ఈనాడు అనంతపురం

గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు

రెండు రోజుల్లో విత్తన సరఫరా

రూ.86.15 కోట్ల రాయితీ మంజూరు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖరీఫ్ వేళ వరుణుడు కరుణించక అన్నదాతలు తల్లడిల్లుతున్నారు. వేరుసెనగ సాగుకు అవకాశం లేకపోయింది. ఈతరుణంలో ప్రత్యామ్నాయ ప్రణాళిక కింద రైతులకు నాణ్యమైన విత్తనాలు, భారీ

మిగతా 7లో



వివరాలు వెల్లడిస్తున్న మంత్రి కాలవ, ఎంపీ కిష్టప్ప తదితరులు



పని చేస్తున్న కూలీలు

ఉపాధి... ఏమది?!

- నిధుల వ్యయంపై కేంద్రం ఆరా
- రెండు వారాలుగా కూలీ లేదు
- రూ.78.37 కోట్లు బకాయిలు..

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణ తీరుతెన్నులపై కేంద్ర ప్రభుత్వం నిఘా వేసింది. ఏకంగా నిధుల విడుదలనే ఆపేసింది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 90 శాతం నిధులు ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం వాటా జమ చేసి నిధులు విడుదల చేస్తూ వస్తోంది. అయితే... కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం సొంత పథకాలకు నిధులను మళ్లిస్తోందనే అభియోగంపై నిధుల విడుదలను ఆపేసినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారాన్ని ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి కేంద్ర బృందం ఈ నెల 18న జిల్లాకు వస్తోంది. ఈ మేరకు జిల్లా యంత్రాంగానికి సమాచారం వచ్చింది. ఈ బృందం నివేదిక ఆధారంగానే నిధుల విడుదల జరిగేది.

ఉద్యోగుల్లో గుబులు...

ఇప్పటికే గత నెలలో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలో ఆ బృందం అధ్యయనం చేసింది. ఈక్రమంలో అక్కడ రికార్డులు, దస్త్రాలు, నిధుల వ్యయం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ప్రభావం యావత్తు రాష్ట్రంపై పడింది. తాజాగా... మన జిల్లాకు

మిగతా 7లో

నిర్లక్ష్యం... శాఖోపశాఖలు



- కీలక శాఖలకు అధిపతులు కొరత
- ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్న దైన్యం
- నిధులున్నా పథకాల మందగమనం
- మంత్రులు, కలెక్టర్ స్పందిస్తేనే మేలు



“ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మూడున్నర లక్షల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యాసంవత్సరం ఆరంభంలో.. అంటే జూన్‌లోనే పంపిణీ చేయాలి. ఇప్పటి వరకు అతీగతీ లేదు. దసరా కాదు కదా.. ఈ ఏడాది చివరకైనా వీటిపై స్పష్టత వచ్చేలా లేదు. ఏకరూప దుస్తులను సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) జిల్లా పదాధికారి (పీవో) పర్యవేక్షించాలి. కానీ ఆ పోస్టు జూన్ చివరి నుంచి ఖాళీగా ఉంది. ఇన్‌ఛార్జి పర్యవేక్షణ ఉన్నా కార్యకలాపాలు మొక్కుబడిగా సాగుతున్నాయి.”

“పిల్లలు, గర్భిణులు, బాలింతల కోసం వివిధ పథకాలు అమలు చేసే కీలక శాఖ స్త్రీ శిశు సంక్షేమశాఖ. ఇటువంటి శాఖకు మే చివరి నుంచి పథక సంచాలకులు (పీడీ) లేరు. దీంతో చెల్లింపులు జరగడం లేదు. కనీసం ఉద్యోగులు జీతాలు కూడా తీసుకోలేని దుస్థితి. ఏరోజుకారోజు ఈ-కార్యాలయం నుంచి వెళ్లాల్సిన ఈ-ఫైల్స్ అయితే ఎక్కడికక్కడ ఆగిపోయాయి.”

ఇదీ జిల్లాలోని రెండు ముఖ్యమైన శాఖలకు అధిపతులు లేకుండా ఇన్‌ఛార్జ్‌ల పాలన సాగుతుండటంతో ఆయా శాఖల్లో పరిస్థితి ఎలా ఉందనడానికి ఇదే ఉదాహరణ. ఇవే కాదు.. ఇంకా జిల్లాలో పలు ముఖ్యమైన శాఖలకు జిల్లా సారథులు లేరు. దీంతో ఎవరో ఒకరికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఇచ్చి నెట్టుకొస్తున్నారు. దీంతో ఆ శాఖల్లో పురోగతి ఉండటం లేదు. కీలకశాఖలకు పూర్తిస్థాయి అధికారులను నియమించేలా చూడటంలో అటు ప్రజాప్రతినిధులు, ఇటు జిల్లా ఉన్నతాధికారులు దృష్టిపెట్టడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ఈనాడు - అనంతపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను వరుసగా అమలు చేస్తున్నాయి. ఇవి పూర్తిస్థాయిలో అమలుకావాలన్నా, వాటి ప్రతిఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందాలన్నా ఆ శాఖలను ముందుండి నడిపించే సరైన సారథులు ఉండాలి. కానీ జిల్లాలో పలు శాఖలకు జిల్లా సారథులు లేరు. ఇందులో కొన్ని కీలక శాఖలు ఉన్నాయి. ఆయా శాఖలు జిల్లాలోని లక్షల మందిపై ప్రభావితం చేసినవి ఉన్నా వాటికి సారథులు లేకపోవడం విశేషం. ఇదే సమయంలో కొందరు పైరవీల ద్వారా ఏదో తాత్కాలిక లేక అదనపు బాధ్యతల కింద కొన్ని శాఖల జిల్లా సారథులుగా పోస్టింగ్ తెచ్చుకొని నెట్టుకొస్తున్నారు. దీంతో వారు అసలైన కొలువుకు.. కొత్త బాధ్యతలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడం లేదు. జిల్లాలోని పలు ముఖ్య శాఖల జిల్లా అధికారులు లేకపోయినా.. ఆ స్థానాలను భర్తీ చేసేందుకు ప్రజాప్రతినిధులు కూడా దృష్టిపెట్టడంలేదు. ఫలితంగా ప్రభుత్వ పథకాల ప్రగతి తిరోగమనంలో ఉంటోంది.

నారీ శ్రేయానికి దారేది?

జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ పథక సంచాలకులు (పీడీ) పోస్టు రెండున్నర నెలలుగా ఖాళీగా ఉంది. ఈశాఖ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ఉంటాయి. వాటిలో పిల్లలకు గుడ్లు, బాలామృతం అందించడం, గర్భిణులకు అన్న అమృత హస్తం పథకం అమలు వంటివన్నీ ఉన్నాయి. ఈశాఖ

మిగతా 15లో

సదనం.. నిర్లక్ష్య వదనం! ... 3లో ...

గుర్తుకొస్తేనే గుడ్డు! ... 8లో ...

వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు

ప్రయోగాత్మకంగా నల్లమాడ మండలం ఎంపిక

ఈనాడు, అనంతపురం: వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సుస్థిర వ్యవసాయ నమూనాలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా నల్లమాడ మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. ఈ మేరకు బుధవారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. నల్లమాడ మండలంలో అధ్యయనం చేయటానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ అనే సంస్థ ముందుకొచ్చింది. దీనికి వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు ఆమోదం తెలుపుతూ 500 జీవోను జారీ చేశారు. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో ప్రాజెక్టును అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలు ఒకటి, రెండు రోజుల్లో వెలువడనున్నాయి.

అన్యాయం జరిగిందన్న పగతోనే హత్య

బాదన్న హత్యకేసులో ఐదుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

కళ్యాణదుర్గం: జిల్లాలో సంచలం సృష్టించిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గొల్ల బాదన్న హత్యకేసును పోలీసులు ఛేదించారు. కేసులో ప్రధాన నిందుతులైన ఐదుగురిని అరెస్టు చేశారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో రూరల్ ఎస్సై నబీరసూల్, సీఐ శివప్రసాద్‌తో కలిసి డీఎస్పీ వెంకటరమణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితులను చూపారు. డీఎస్పీ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

తనకు అన్యాయం జరిగిందని

గొల్ల గ్రామానికి చెందిన బోయ నరసింహప్పకు ఒక కుమారుడు, ఆరుగురు కూతుళ్లు ఉన్నారు. అతని కుమారుడు సోమశేఖర్ చెడు అలవాట్లకు బానిసై సంసారాన్ని పట్టించుకోకపోవడం వల్ల అతని తండ్రి తనకు ఉన్న ఆస్తిని 12 ఎకరాల పొలం, రెండు ఇళ్లు సోమశేఖర్ తల్లి, కూతుళ్లు పేరున రాశారు. ఈ విషయంలో బాదన్న పాత్ర ఉందని తెలుసుకున్న సోమశేఖర్ ఆయనపై కక్ష పెంచుకున్నాడు. తన తండ్రి భూమిని తన పేరు మీద చేయించుకోవాలని అతను ఎంత ప్రయత్నించినా అది నెరవేరలేదు. ఈలోగా అతని చెల్లెళ్లు తండ్రి బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించి వారి వారి పేర్ల మీద పాసుపుస్తకాలు చేయించుకుని కొత్తగా రుణం పొందారు. బాదన్న పెద్ద మనిషిగా వ్యవహరించి తన చెల్లెళ్లకు సాయం చేసి తనకు అన్యాయం చేశాడని పగపెంచుకున్నాడు సోమశేఖర్. ఎలాగైనా బాదన్నను చంపాలని నిర్ణయించుకున్నాడు. దూరపు బంధువులైన, కర్ణాటకలోని శిరివాలం ఓబుళాపురానికి చెందిన బోయ బసన్న గారి సురేష్, బోయ ఉమేశప్పగారి ధనుంజయ, వారి స్నేహితుడు వడ్డెనాగప్ప గారి గిరీష్‌ల సహాయంతో బాదన్నను హతమార్చాలని పథకం పన్నాడు. గొల్లలో ఆధిపత్య పోరులో ఉన్న, తనకు బావ వరుస అయిన బోయ బ్రహ్మయ్య సహకారం కూడా తీసుకున్నాడు. బాదన్న హత్యకు నాలుగు రోజుల ముందే బ్రహ్మయ్యకు ఫోన్ ద్వారా విషయం తెలియజేశాడు. బ్రహ్మయ్య గొల్ల గ్రామంలో లేని సమయంలో హత్యకు ప్రణాళిక వేశారు.

3వ తేదీ ఉదయం 6 గంటలకు

బాదన్న రోజూ మాదిరిగానే ఈ నెల 3వ తేదీన తెల్లవారుజామున 5 గంటలకు ఇంటి నుంచి వ్యాహ్యాళి (వాకింగ్‌కు) బయలుదేరాడు. దారిలో గ్రామానికి చెందిన కమ్మ చిన్న వెంకటేశులు కలిశాడు. ఇద్దరూ కలిసి పాతచెరువు వైపు నడక సాగించారు. మారెమ్మ గుడి సమీపంలోకి రాగానే సుమారు 6 గంటల సమయంలో రోడ్డు పక్కనే ఉన్న గుంతలో దాక్కొని ఉన్న సోమశేఖర్, ముగ్గురు నిందితులు ఒక్క సారిగా కొడవళ్లు, కత్తితో బాదన్నపై దాడి చేశారు. తలను కొడవళ్లతో నరికారు. వెనుక వైపు వీపులోకి బాకును దింపారు. బాదన్న అక్కడికక్కడే కుప్పకూలాడు.



నిందితులు ఉపయోగించిన ఆయుధాలు

నిందితుల అరెస్టు ఇలా

నిందితులు బోయ సోమశేఖర్, సురేశ్, ధనుంజయ, గిరీష్‌లు శెట్టూరు రోడ్డు వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో బ్రహ్మయ్య గుడి వద్ద నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి వాంగ్మూలం రాబట్టి హత్యకు ఉపయోగించిన కత్తులు, చురకత్తిని స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాతంలో ఉన్న బ్రహ్మయ్యను కంబదూరు రోడ్డులో అరెస్టు చేశారు. కేసును ఇంతటితో మూసివేయమని విచారణ జరుగుతుంటుందని డీఎస్పీ తెలియజేశారు.

పోలీసులకు అభినందనలు

ఈ కేసులో చురుకుగా వ్యవహరించి, నిందితులను అరెస్టు చేయడం దర్యాప్తు అధికారులకు సహకరించిన సర్కిల్ క్రైం పార్టీ ఏఎస్ఐ తులసన్న, నాగేంద్ర, ఆంజనేయులు, శివలింగన్నలను డీఎస్పీ అభినందించారు. రివార్డు కోసం ఎస్పీకి నివేదికలు పంపుతామన్నారు.

శ్రీగంధం స్వాధీనం

బుక్కపట్నం: కర్ణాటక రాష్ట్రం బాగేపల్లి సమీపంలోని బూడిదకుంట గ్రామానికి చెందిన వెంకటరమణప్ప శ్రీగంధం చెక్కలు తీసుకుని వెళుతుండగా మంగళవారం రాత్రి గోరంట్ల పోలీసులకు చిక్కాడు. అనుమానంతో తనిఖీ చేయగా ఒక టిన్నర కిలోల శ్రీగంధం దొరికింది. గోరంట్ల పోలీసులు ఆ వ్యక్తిని బుక్కపట్నం అటవీశాఖ సిబ్బందికి అర్ధరాత్రి 1గంట సమయంలో అప్పగించారు. ఆ వ్యక్తి బుక్కపట్నం అటవీ కార్యాలయంలో పొట్ట ప్రదేశంలో గాయపరుచుకోగా సిబ్బంది వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించి, తర్వాత పుట్టపర్తి సత్యసాయి ఆస్పత్రికి రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్ తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సొంత పూచీకత్తుపై వెంకటరమణను పంపేశామని అటవీశాఖ రేంజ్ అధికారి తెలిపారు.

సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ మృతి



భాస్కర్(పాతచిత్రం)

పుట్టపర్తి, న్యూస్‌టుడే: చత్తీస్‌ఘడ్‌లో ప్రమాదవశాత్తు గాయపడ్డ సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ లెక్కల భాస్కర్‌నాయుడు(28) బుధవారం మృతి చెందాడు. నగర పంచాయతీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి గ్రామానికి చెందిన లెక్కల కిష్టప్ప, నాగరత్నమ్మల ఏకైక కుమారుడు ఇతను. 2010లో సీఆర్పీఎఫ్‌లో కానిస్టేబుల్‌గా చేరాడు. ఈనెల 5న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని జల్దార్‌పూర్‌లో విధులు నిర్వర్తిస్తుండగా, ప్రమాదవశాత్తు తుపాకీ పేలి తలలోకి బుల్లెట్ వెళ్లడంతో బలమైన గాయమైంది. వెంటనే రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 8 గంటలకు మృతి చెందాడు. మృతదేహాన్ని రాయపూర్ నుంచి ప్రత్యేక విమానంలో బెంగుళూరు విమానాశ్రయానికి తీసుకొచ్చారు. అక్కడ నుంచి రాత్రికి స్వగ్రామానికి తీసుకురానున్నారు. గురువారం పెద్దకమ్మవారిపల్లిలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అతని తండ్రి కిష్టప్ప సైన్యంలో పనిచేశారు.

పాము కాటుతో మహిళ....

నాయనిపల్లి (లేపాక్షి), న్యూస్‌టుడే: లేపాక్షి మండలంలోని నాయనిపల్లికి చెందిన పార్వతమ్మ (45) అనే మహిళ బుధవారం సాయంత్రం పాము కాటు వేయడంతో మృతి చెందింది. మృతురాలి భర్త వెంకటశివారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పార్వతమ్మ పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చి తలుపులు తీయగా.. అక్కడే ఉన్న పాము కాటు వేసింది. వెంటనే అప్రమత్తమైన భర్త ఆమెను 108 వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తీసుకువెళుతుండగా.. మార్గం మధ్యలోనే మృతి చెందింది.

యువకుడి దుర్మరణం

కుందుర్పి, న్యూస్‌టుడే : కుందుర్పి మండలం బెస్తరపల్లి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరు మండలం బొచ్చుపల్లికి చెందిన లింగప్ప (35) మృతి చెందారు. కొత్తకోట సమీపంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద జరుగుతున్న పెళ్లికి హాజరయ్యేందుకు ద్విచక్ర వాహనంలో ముగ్గురు వెళుతూ అదుపు తప్పి ద్విచక్ర వాహనం చెట్టుకు ఢీ కొనడంతో లింగప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు గాయాలతో బయటపడ్డారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి వద్దు.. చదువుకుంటా!

ఓ బాలిక ఆత్మహత్యాయత్నం

అనంతపురం(వైద్యం) 'అమ్మా.. నాకు పెళ్లి వద్దు. నేను బాగా చదువుకుంటా. నేను పదో తరగతే చదువుతున్నా. ఉద్యోగం తెచ్చుకుంటా'.. అంటూ ఆ బాలిక బతిమాలినా తల్లిదండ్రులు వినలేదు. చెప్పింది వినాల్సిందే. పెళ్లి చేసేస్తాం అంటూ బెదిరించడంతో విధిలేక ఆ బాలిక ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన బుక్కరాయసముద్రం మండలం విరూపాక్షినగర్‌లో చోటు చేసుకుంది. ఆ ప్రాంతానికి చెందిన బాలికకు వివాహం చేసేందుకు తల్లిదండ్రులు ఓ సంబంధాన్ని తీసుకొచ్చారు. పెళ్లి వద్దని బాలిక అభ్యర్థించినా వినలేదు. దీంతో ఈనెల 15న విషద్రావకం తాగింది. దీంతో హుటాహుటిన ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న సఖి కౌన్సెలింగ్ కేంద్రం కౌన్సిలర్ ఉమాదేవి బాలికతో మాట్లాడారు. వివరాలు ఆరాతీశారు. బాల్య వివాహం నేరమని అక్కడే ఉన్న తల్లిని హెచ్చరించారు. తాము పెళ్లి చేయాలని అనుకోలేదని, మా బంధువు అమ్మాయి కోసం సంబంధం వచ్చింది. మాట కోసం ఏదో అన్నామని ఆ తల్లి బుకాయించింది.

వివాహిత ఆత్మహత్య

రామగిరి, న్యూస్‌టుడే: కడుపునొప్పి తాళలేక ఓ వివాహిత విషద్రావకం తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఆర్.కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. రామగిరి ఎస్సై శేఖర్ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామగిరి మండలం ఆర్.కొత్తపల్లి గ్రామానికి చెందిన పోతులయ్యకు బత్తల వసంత(30)తో 14 ఏళ్ల క్రితం వివాహమైంది. ప్రసవ సమయంలో శస్త్రచికిత్స జరగడంతో అప్పటి నుంచి వసంత కడుపునొప్పితో బాధపడుతుండేది. ఇటీవల కడుపునొప్పి ఎక్కువ కావడంతో అది భరించలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందినట్లు తెలిపారు. వసంత తల్లి సాలక్క ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని శవపరీక్ష నిమిత్తం బుధవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వివరించారు. మృతి చెందిన వసంతకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం

● గర్భసంచి తొలగింపు ● బాలింతకు విషమం ● పెద్దాస్పత్రిలో ఘటన



చికిత్స పొందుతున్న బాలింత

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యం మరొక బాలింత ప్రాణానికి ముప్పు తెచ్చింది. సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. తొలి రోజంతా బాగానే ఉంది. రెండో రోజు నుంచి కోమాలోకి వెళ్లింది. దీంతో మళ్లీ శస్త్ర చికిత్స చేసి ఏకంగా గర్భసంచి తొలగించారు. ప్రస్తుతం బాలింత పరిస్థితి విషమంగా మారింది. వెంటిలేటర్‌పై వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటన బుధవారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వెలుగుచూసింది. ఇదే తరహాలోనే జూన్ 27న ఓ ఘటన జరిగింది. అప్పట్లో వజ్రకరూరు మండలం గడేహోతూరుకు చెందిన స్వప్న(23) సిజేరియన్ సరిగా చేయకపోవడంతో వారం రోజులపాటు మృత్యువుతో పోరాటం చేసి తనువు చాలించింది. తాజాగా అలాంటి ఘటన పునరావృతం అయింది. వివరాలిలా.. విడపనకల్లు మండలం గడేకల్లుకు చెందిన రాజేశ్వరి(23) రెండో కాన్పు కోసం ఈనెల 12న ఆస్పత్రిలో చేరింది. అదేరోజు సిజేరియన్ చేసి మగ బిడ్డను తీశారు. ఆ రోజంతా బాగానే ఆరోగ్యంగా ఉందంటూ తల్లి రంగమ్మ పేర్కొంది. ఆదివారం ఉదయం నుంచి కడుపు ఉబ్బింది. కుట్ల వద్ద రక్తస్రావం కావడంతో అక్కడి వైద్యులకు చెప్పారు. వెంటనే అదేరోజు రాత్రి ఐసీయూ విభాగానికి తరలించారు. ఈనెల 14న మళ్లీ శస్త్ర చికిత్స చేశారు. గర్భసంచికి గడ్డ ఉందంటూ తొలగించారు. అయినా బాధితురాలి ఆరోగ్యం కుదట పడలేదు. ప్రస్తుతం వెంటిలేటర్ నుంచి తీస్తే ఊపిరి కష్టమేనని వైద్యులే చెబుతున్నారు. వైద్యుల నిర్లక్ష్యానికి మరో బాలింత మృత్యువుతో పోరాటం చేస్తోంది. బాలింత గుండె ఉబ్బింది. గుండె కొట్టుకునే సామర్థ్యం 20 శాతం మాత్రమే ఉందంటూ ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్ తెలియజేశారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	కేజీ
కోడిమాంసం -	రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.170
బోన్‌లెస్ -	రూ.300
హోల్‌సేల్ లైవ్ -	రూ 72
నాటుకోడి (లైవ్) -	రూ.330
నాటుకోడి మాంసం -	రూ.350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ.52
హోల్‌సేల్(100) - రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	310.00	250.00
గరిష్ఠ ధర:	407.00	346.00
సగటు ధర:	358.00	307.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... లై
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. నేనే రాజు నేనే మంత్రి
- గౌతమి... గౌతమ్‌నంద
- త్రివేణి... జయ జానకి నాయక
- తరంగిణి... నక్షత్రం
- తేజస్విని... టాయ్‌లెట్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. లై
- స్వప్న... టక్కర్ పంచ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... రారండోయ్ వేడుక చూద్దాం



నిరుపయోగంగా బాలసదన్ భవనం

ఈ భవనం పేరు. . బాల సదనం. ఇక్కడ 50 మందికి పైగా అనాథ, పేద విద్యార్థినులు ఉన్నారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో రూ.60 లక్షలకు పైగా అన్ని హంగులతో కొత్త భవన సముదాయాన్ని నిర్మించారు. మధ్యలో నిధులు సరిపోలేదంటూ గుత్తేదారుడు చేతులెత్తేశారు. దీనిపై పలు సమీక్షలు జరిపారు. కానీ బాలసదన్‌కు ఉపయోగించడం లేదు. ఎప్పుడు స్వాధీనం చేస్తారో తెలియదు.



వృథాగా మహిళా వసతి గృహం

ఈ భవనాన్ని మహిళా కళాశాల వసతి గృహం కోసం నిర్మించారు. దీనికి రూ.70 లక్షలు పైగా ఖర్చు పెట్టారు. అనంత నగర శారదానగర్‌లో ఉన్న మహిళా సేవా సదన్ ఆవరణలోనే భవనాన్ని ఏర్పాటు చేశారు. పదుల సంఖ్యలో గదులు ఉన్నాయి. మరుగుదొడ్లు, మూత్రశాలలు.. ఇలా అన్ని సదుపాయాలతో కట్టినా ఉపయోగించడం లేదు. నాలుగేళ్ల కిందటే పూర్తి చేశారు. ఇప్పటికీ అతీగతీలేదు. ఈ భవనాన్ని తెలుగు మహిళా ప్రాంగణం స్వాధీనం చేసుకుంది.

సదనం.. నిర్లక్ష్య వదనం!

- అన్ని వసతులతో భవనాలు
- ప్రారంభానికి నోచుకోని వైనం
- ఐసీడీఎస్‌లో ఇదో బాగోతం

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): పేద, అనాథ బాలికలు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థినుల కోసం అధునాతన భవనాలను నిర్మించారు. ఇందుకు రూ.లక్షలు వెచ్చించారు. కానీ నిరుపయోగంగా ఉంచి, ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చారు.

అనంత నగరంలోని బాలసదన్, మహిళా సదన్ ఆవరణలోని నిర్మించిన కొత్త భవనాలు.. గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికార యంత్రాంగం నిర్వాకం మూలంగా ఉపయోగంలోకి రాలేదు. అదనపు భవనాలు కావాలంటూ ప్రభుత్వానికి నివేదించగానే నిధులు మంజూరు చేశారు. అన్ని హంగులతో భవనాలను నిర్మించారు. తీరా పూర్తికాగానే.. వాటిని వృథాగా ఉంచారు. ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సారథ్యంలో సాగే సదనాల కోసమే నిర్మించారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అధికారులంతా పనిచేయాలని, ప్రభుత్వశాఖల సమన్వయంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను అక్టోబరు 2 నాటికి పూర్తి చేసి, బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండియన్ ఆదేశించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల పురోగతిపై బుధవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కేంద్రం నుంచి మండల, డివిజన్, మున్సిపల్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉండగా.. 2 లక్షల మరుగుదొడ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వాటిని ఈనెల 19లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో సమావేశాల ఏర్పాటు, ఇటుకలు, సిమెంటు, ఇసుక వంటి సామగ్రిని సిద్ధం చేసుకుని పనులు మొదలుపెట్టాలని ఆదేశించాను.. అయినా ఎక్కడా పురోగతి కనిపించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కృషి చేయాలన్నారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేసి, లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీలో రెండో జేసీ సయ్యద్‌ఖాజా, శిక్షణ కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్ఈ హరేరాంనాయక్, పీడీ వెంకటేశ్వర్లు, సీఈవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

గ్రూపు-1 పరీక్షకు సిద్ధం

- రెండు కేంద్రాలు, 688 మంది అభ్యర్థులు
- నేటి నుంచి ప్రారంభం



మాట్లాడుతున్న డీఆర్వో మల్లీశ్వరీదేవి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూపు-1 ప్రధాన పరీక్షకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ పరీక్షలు ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు కొనసాగుతాయి. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా పడక్బందీగా నిర్వహించాలని పరీక్షల కోఆర్డినేటర్, జిల్లా రెవెన్యూ అధికారి మల్లీశ్వరీ దేవి ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై బుధవారం కలెక్టరేట్‌లోని చిన్న సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీపీఎస్సీ నుంచి సెక్షనాఫీసర్లు కుమార్ రాజ్, వసంతకుమార్, సురేష్‌బాబు జిల్లాకు వచ్చారని, ప్రశ్నపత్రాలు జిల్లాకు చేరినట్లు డీఆర్వో తెలిపారు. లైజనాఫీర్లుగా తహసీల్దారు, సహాయ లైజనాఫీసర్లుగా ఇద్దరు ఉప తహసీల్దార్లను నియమించామన్నారు. ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ, పీజీ కళాశాల కేంద్రంలో 400 మంది, ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల కేంద్రంలో 288 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: రైతులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించటం ద్వారా ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందవచ్చని విద్యుత్తుశాఖ ఎస్ఈ వరకుమార్ తెలిపారు. ఉత్తమ డీఈగా అవార్డు పొందిన సంపత్‌కుమార్‌ను బుధవారం ఎస్ఈ ఛాంబర్‌లో పలువురు అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అనంతపురం సర్కిల్ ట్రాన్స్‌ఫార్మర్స్ డీఈగా పనిచేస్తున్న సంపత్‌కుమార్ ఎస్పీడీసీఎల్ స్థాయిలో ఉత్తమ డీఈగా ఎంపికై సీఎండీ హెచ్.వై.దొర చేతులు మీదుగా అవార్డును అందుకోవడం అభినందనీయమన్నారు. శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహిస్తే వినియోగదారులకు వందశాతం సేవలు అందించవచ్చన్నారు. అనంతరం డీఈ సంపత్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈటీ పీవీ రమేష్, ఎంఅండ్‌పీ డీఈ సత్యానంద్, కన్‌స్ట్రక్షన్ డీఈ రవీంద్ర, ఏడీఈలు కళ్యాణచక్రవర్తి, రాధకృష్ణ, శ్రీనివాసులు, హనుమంతరాయుడు, రామలింగారెడ్డి, ఏఈలు మల్లయ్య, నారాయణమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం

తెరపై ఈనాడు

హిందూపురము సినిమాలు: శ్రీనివాస .. నేనే రాజు నేనే మంత్రి విష్ణు.. ఫిదా. గురునాథ్: జయజానకీ నాయక, బాలాజీ..గౌతమ్‌నంద లక్ష్మీ: లై, అమృత్: దండుపాళ్యం2

నేడు ముద్దిరెడ్డిపల్లిలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

ముద్దిరెడ్డిపల్లి (హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ముద్దిరెడ్డిపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకొంటున్నట్లు ఆ సంఘం స్థానిక ప్రతినిధులు జనార్ధన్, గోవర్ధన్, శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు మాట్లాడారు. ఈనెల 14 నుంచి గ్రామంలో సంఘం హిందూపురం శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ వేడుకల్లో భాగంగా దాదాపు ఏడు అడుగుల శ్రీకృష్ణ ప్రతిమను గ్రామంలో ఘనంగా ఊరేగిస్తున్నట్లు పేర్కొన్నారు.

కొడిగెనహళ్లిలో తీరని తాగునీటి ఇక్కట్లు



కొడిగెనహళ్లి పంచాయతీ కార్యాలయం వద్ద నీటి కోసం బిందెల వరుస

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: వేసవి ముగిసి వర్షాకాలం ఆరంభమైన మండల పరిధిలోని కొడిగెనహళ్లిలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించలేదు. మేజర్ పంచాయతీగా గుర్తింపు పొందిన కొడిగెనహళ్లిలో 10 వేలకు పైగా జనాభా ఉంది. అంతటి జనాభాకు అనుగుణంగా తాగునీరు లభ్యం కావటం లేదు. పంచాయతీలో 24 రక్షిత పథకాలు ఉన్నప్పటికీ తాగునీటి కోసం గ్రామస్థులు పలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వర్షాభావ పరిసితులు కారణంగా బోర్లలో నీటి మట్టం అడుగంటి పోయింది. కొన్ని బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో కొడిగెనహళ్లిలోని విద్యానగర్, వినాయక్, బీసీ కాలనీ, కోళ్లపారం, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో నీటి సమస్య జఠిలమైంది. ఇటీవలే గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద బోరు వేశారు. పైపు లైను ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతోందని గ్రామస్థులు తెలిపారు. ఒక్కో ట్యాంకరుకు రూ.500 వెచ్చించి నీటిని కొనుగోలు చేస్తున్నామని గ్రామానికి చెందిన శ్రీరామప్ప తెలిపారు. ఈ విషయమై పంచాయతీ సర్పంచి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు స్పందించి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై సర్పంచి క్రిష్టప్ప మాట్లాడుతూ కొడిగెనహళ్లి పంచాయతీలో అత్యధిక శాతం నీటి సంపులు ఉన్నాయని, నీటిని వదిలిన సమయంలో మోటార్ల ద్వారా మెయిన్ పైప్‌లైన్ నుంచి నీటిని తోడేస్తుండటంతో అన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా కావడం లేదన్నారు. చెరువులో వేసిన బోరును త్వరలో మోటారు, పైపులైన్ అమర్చి నీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచి చెప్పారు.

అవార్డు గ్రహీతలకు అభినందనలు

లేపాక్షి, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన అధికారులకు జిల్లాస్థాయిలో అవార్డులు దక్కాయి. స్థానిక వ్యవసాయశాఖలో పనిచేస్తున్న మండల వ్యవసాయాధికారి సురేంద్రనాయక్ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉంటూ విత్తన, ఎరువుల పంపిణీ చేయడంలో, వ్యవసాయ యాంత్రికీకరణలో భాగంగా రైతులకు రాయితీతో యంత్రాలు, పనిముట్లు అందించడం, క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలిస్తూ రైతులకు సలహాలు, సూచనలు చేయడంలో తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయటం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందటంతో అవార్డు అందుకున్నారు. బుధవారం ఆయనను తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఎంపీడీవో సులోచన, ఎంఈవో నాగరాజునాయక్, వివిధ శాఖల అధికారులు, విస్తరణాధికారులు అమర్‌నాథ్ రెడ్డి, శరత్‌కుమార్, ఎంపీఈవోలు విజయ్‌కుమార్‌రెడ్డి, గౌరిదేవి, కరుణాకర్ తదితరులు అభినందించారు.

విద్యాసామగ్రి పంపిణీ

కంచిసముద్రం (లేపాక్షి) : కంచిసముద్రం పంచాయతీ బసవన్నపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, గ్రామానికి చెందిన తిప్పారెడ్డిలు కలసి రాతపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బాక్సులు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు తల్లిదండ్రులకు సూచించారు. కోడిపల్లి పంచాయతీ నాగేపల్లిలో తెదేపా నాయకులు నాగరాజు, మిత్రబృందం కలసి విద్యార్థులకు ఏకరూపదుస్తులు, సంచులు, రాతపుస్తకాలు అందించారు. పులమతి ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మొదటి స్థానంలో నిలచిన పూజాబాయి తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.5 వేలు అందించారు. ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో 9 గ్రేడ్ పాయింట్లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సర్పంచి జయప్ప నగదు బహుమతులు అందజేశారు.



ప్రతిభావంతులతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

జిల్లాస్థాయిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

లేపాక్షి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీల్లో జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపల్ కదిరప్ప తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన వక్తృత్వం పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న కె.యశ్వంత్ ప్రథమ, బి.యశ్వంత్‌కుమార్ ద్వితీయ బహుమతి పొందారు. వ్యాసరచన పోటీల్లో హరినాయక్ ద్వితీయ స్థానం, చిత్రలేఖన పోటీల్లో ఏడో తరగతి చదువుతున్న గోవర్ధన్ ప్రథమ, పదో తరగతికి చెందిన సాయితేజ ద్వితీయ బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వీరందరికీ మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో మంత్రి కాల్వ శ్రీనివాసులు, కలెక్టర్ వీరపాండ్యన్‌లు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నేడు తహసీల్దార్ విశ్వనాథ్‌కు సన్మానం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గృహనిర్మాణశాఖ రాష్ట్ర మంత్రి కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న హిందూపురం తహసీల్దార్ చల్లా విశ్వనాథ్‌ను స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం ఉదయం 11 గంటలకు సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ శాఖల్లోని విశ్రాంత ఉద్యోగులు హాజరుకావాలని ఆ సంఘం అధ్యక్షుడు దైవాధీనంరెడ్డి కోరారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టండి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని 11 పంచాయతీల్లో 84 గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో శివానంద్ నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శించి అక్కడ జరిగే పనులపై నివేదికను రూపొందించి కార్యాలయానికి అందజేయాలన్నారు. గ్రామాలను సందర్శించే కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం హిందూపురం మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివన్న మాట్లాడుతూ గ్రామాల్లో ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని ఎంపీడీవోను కోరారు. మలేరియా, డెంగీ, విషజ్వరాలు తదితర వాటిపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మరుగుదొడ్లను వెంటనే పూర్తిచేయాలని ఏపీవో అమరావతిని ఎంపీడీవో ఆదేశించారు. మరుగుదొడ్ల విషయంలో జిల్లా అధికారులు పూర్తిచేయాలని ఒత్తిడి ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీవో అమరావతి, పంచాయతీ కార్యదర్శులు సతీష్‌కుమార్, భాస్కర్, లలితమ్మ, నాగరాజు, కెంచరాయప్ప, హెల్త్‌సూపర్‌వైజర్ రామప్రసాద్ పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులతో సమావేశమైన ఎంపీడీవో

కనుల పండువగా వేణుగోపాలుడి కల్యాణోత్సవం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవంలో భాగంగా బుధవారం ఆలయంలో రుక్మిణి, సత్యభామలతో వేణుగోపాలస్వామికి నిర్వహించిన కల్యాణం కనులపండువగా సాగింది. ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశమందిరంలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి, అందులో ప్రత్యేక అలంకరణతో రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి ఉత్సవ మూర్తులను ఉంచి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కల్యాణోత్సవాన్ని రమ్యంగా కొనసాగించారు. ఈ కలియుగ దైవం కల్యాణోత్సవాన్ని తిలకించటానికి ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు సుప్రభాతసేవ, ప్రాకారోత్సవం, గరుడవాహనోత్సవం, యాదవ సంఘం వారిచే స్వామివార్లకు దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీనివాసులు, రోటరీక్లబ్ ప్రతినిధులు రాయల్ గోపాల్, వాసవిక్లబ్ ప్రతినిధి సుబ్రమణ్యం, ఆలయ కమిటీ ప్రతినిధులు కేకే శ్రీధర్, సురేష్‌నాయక్, మంజునాథ్, కృష్ణయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు. నేడు బ్రహ్మరథోత్సవం: వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం ఎదుట ఉదయం ఉట్టికొట్టే కార్యక్రమం, అనంతరం మధ్యాహ్నం బ్రహ్మరథోత్సవం కొనసాగుతాయని వివరించారు.



వేణుగోపాలస్వామికి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

మరమగ్గాల కార్మికులకు సామూహిక బీమా

ముద్దిరెడ్డిపల్లి, హిందూపురం: మరమగ్గాల యజమానులు, కార్మికులకు సామూహిక బీమా పథకం లబ్ధి చేకూర్చే లక్ష్యంతో బుధవారం నుంచి ముద్దిరెడ్డిపల్లిలోని శివబాలయోగి ఆశ్రమంలో ఈ నెల 20 వరకు చిత్తూరు, నగరి నుంచి వచ్చిన జౌళిశాఖ అధికారులు ఈ బీమా చేయనున్నట్లు చౌడేశ్వరి పవర్‌లూమ్ వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్‌బాబు తెలిపారు. మరమగ్గాల కార్మికులు, యజమానుల పిల్లలకు ఉపకారవేతనం నమోదు ఐదు రోజులపాటు చేపట్టనున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని మరమగ్గాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

చిలమత్తూరు, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేసే అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం వంట సామగ్రిని అందజేసినట్లు ఎంపీడీవో శివానంద్‌నాయక్ తెలిపారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట సామగ్రిని అందజేశారు. జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మినారాయణరెడ్డి, సర్పంచి శ్రీకళ అంగన్‌వాడీ కార్యకర్తలకు సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2014 గ్రామ పంచాయతీ నిధులతో రూ.80 వేలతో కుక్కర్, వంట సామగ్రి, ప్లేట్లు, గ్లాసులు, రెండు గిన్నెలు వంట సామగ్రిని అందజేసినట్టు చెప్పారు. చిలమత్తూరు పంచాయతీలోని 22 అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రిని అందజేసినట్టు చెప్పారు. ప్రతి కేంద్రానికి రూ.5 వేలు విలువైన వస్తువులను అందజేస్తున్నట్టు చెప్పారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు, సర్పంచి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి తెదేపా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి చంద్రారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ, పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, మాజీ సర్పంచి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యకర్తలకు వస్తువులను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

హిందూపురం

నేడు డయల్ యువర్ ఛైర్ పర్సన్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి గురువారం డయల్ యువర్ ఛైర్ పర్సన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఛైర్ పర్సన్ లక్ష్మీ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను 08556-228599 నెంబర్‌కు ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఫోన్ చేసి చేసి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

హిందూపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి (తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో 10వ తరగతిలో) ప్రతిభ కనబరచిన విద్యార్థులు ఇంద్రాణి, రేష్మా, వసీమా, కీర్తన, గంగాభవాని, షేక్ సుహాబ్‌లకు బుధవారం డాక్టర్ బీవీ శ్యామలారత్నం ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ బాలాజీ, ప్రధానోపాధ్యాయుడు జీవరత్న, ఉపాధ్యాయులు బాలకంబన్న, రామాంజనేయులు, పీడీ లోక్‌నాథ్, ప్రతిభా నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పట్టణంలోని పాంచజన్య విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి బహుమతులు అందుకున్నారు. విద్యార్థులు హర్షిణీప్రియ, హర్షిత, ఈషాలను బుధవారం పాంచజన్య పాఠశాలలో అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, కోశాధికారి నందకిశోర్, ఏఓ భాస్కర్, హెచ్ఎం గాయిత్రి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆనందోత్సవంపై నేడు అవగాహన

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బెంగళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో ఈనెల 18 నుంచి 20 వరకు 'ఆనందోత్సవం' అనే అంశంపై ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీరవిశంకర్ గురూజీతో నిర్వహించే ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారంపై స్థానిక ఎస్‌డీజీఎస్ కళాశాలలోని వాసవీ సెమినార్ హాలులో గురువారం సాయంకాలం 6 గంటలకు పరిచయ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర సమన్వయకర్త కోరె సురేష్ తెలిపారు. మూడురోజుల పాటు కొనసాగే గురూజీ ప్రత్యక్ష ప్రసారం ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు, సాయంకాలం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉంటుందన్నారు. ఆరోగ్యమే జీవితం, ఉత్సాహమే జీవితం అనే అంశం గురించి గురూజీ ప్రపంచవ్యాప్తంగా 15 వేల మందికి ప్రత్యక్ష ప్రసారం ద్వారా అవగాహన కల్పిస్తారు. హిందూపురంలో నిర్వహించే పరిచయ కార్యక్రమానికి వలంటీర్లు, యోగా అభ్యాసకులు, ఆసక్తిగల ప్రతిఒక్కరూ హాజరుకావాలని ఆయన కోరారు.

మానవ హక్కులపై జాగృతి కల్పిస్తాం

బాగేపల్లె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రదేశాల్లో మానవహక్కులపై జాగృతి సమావేశాలు నిర్వహిస్తామని ఆ సమితి తాలూకా అధ్యక్షుడు గిరీష్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ హక్కులు గురించి తెలియని వారు చాలామంది ఉన్నారన్నారు. మానవహక్కుల జాగృతి సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని తెలిపారు. మానవహక్కుల సమితి తాలూకా పథాధికారులు ఆదినారాయణరెడ్డి, నూరుల్లా, రామలింగప్ప, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల ధరలు (కిలో/రూ.ల్లో) (నిన్నటివి)

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: వంకాయ 30, మిరప 60-70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్ (ఒకటికి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్జ్ 40, కాకర 60, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సికమ్ 40, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 100, గుమ్మడికాయ 40, దొండకాయ 40, బఠాణి 100, చిక్కుడు 40, పొట్లకాయ 40.

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో/రూ.ల్లో)

బియ్యం (సన్నవి) 48, పెద్దబియ్యం 35, రాగులు 40, ధనియాలు 80-110, కందిపప్పు 60-70, పెసళ్లు 120, పెసరబ్యాళ్లు 130, బియ్యపుపిండి 35, జొన్నలు (తెల్లవి) 22, సజ్జలు 20, సెనగలు 80, బెల్లం 50-60, మంచినూనె (వేరుసెనగ) 102, పామాయిల్ 80, గోధుమపిండి 25, గోధుమరవ్వ 50, సెనగపప్పు 75, ఉద్దిపప్పు 120, చెక్కర 42, మైదాపిండి 15, ఎండుమిర్చి 60, అలసందులు 50, అటుకులు 40, రాగిపిండి 45.

కేంద్రం స్పందించాలి



మాట్లాడుతున్న సంఘం నాయకులు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల కోర్కెలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీరాములు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న సంఘం కార్యదర్శి శ్రీరాములు నాయక్, కోశాధికారి ప్రభాకర్, సహాయ కార్యదర్శులు నరసింహులు, రవి తదితరులు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఏడో వేతన కమిటీ నివేదికను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం, తపాలాశాఖ నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయంపై సంఘం నాయకులు పలు సందర్భాల్లో విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు రాయలసీమ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు మద్దతు తెలిపారు.

ఎన్నేళ్లయినా... ఇంతేనా..?



చౌళూరులో పునాదిలోనే ఆగిపోయిన నిర్మాణం

పేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పక్కా గృహాల నిర్మాణంపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడంతో పునాదులకే పరిమితమయ్యాయి. హిందూపురం మండలంలోని చౌళూరు, బసవనపల్లి వీవర్స్‌కాలనీ, ఐటీఐ కాలనీ, చిన్నగుడ్డంపల్లి, పెద్దగుడ్డంపల్లి, ఎం.బీరేపల్లి, మొదలైన గ్రామాల్లో మూడేళ్ల క్రితం 1869 పక్కా గృహాలు మంజూరయ్యాయి. వీటిలో కేవలం వంద ఇళ్లు మాత్రమే నిర్మితమైనాయి. మూడు వందల ఇళ్లు కేవలం పునాదుల తవ్వకానికే ఆగిపోయాయి. మరో 120 ఇళ్లు మొండిగోడలకే పరిమితమయ్యాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే పక్కా గృహాల నిర్మాణం ఇలా ఏళ్లతరబడి అర్ధాంతరంగా నిలిచిపోయాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం

జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణే ధ్యేయం



ప్రమాదాలు జరిగే స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సై

కొడికొండ చెక్‌పోస్టు (చిలమత్తూరు), న్యూస్‌టుడే: తరచుగా 44వ జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు ఎస్సై జమాల్‌బాష తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కోడూరు పంచాయతీ కొడికొండ చెక్‌పోస్టు, కంబాలపల్లిక్రాస్, పెద్దన్నపల్లిక్రాస్, కమ్మయ్యగారిపల్లి క్రాస్‌ను హిందూపురం గ్రామీణ సీఐ రాజగోపాల్‌నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ, ఎస్సై మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు వేగ నియంత్రణ కోసం డ్రమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 44వ జాతీయ రహదారికి సంబంధించిన నివేదికను తయారు చేసి జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌కు పంపనున్నట్లు చెప్పారు. అన్ని చోట్లా ఫొటోలను తీసి జిల్లా ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా కానిస్టేబుల్స్‌తో గస్తీ ఏర్పాటు చేసినట్టు వివరించారు.

రహదారి పనులకు శంకుస్థాపన

బాగేపల్లె, న్యూస్‌టుడే: తాలూకాలోని పరుగోడు ఎస్సీ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రహదారి పనులకు స్థానిక ఎమ్మెల్యే సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ. కోటి అభివృద్ధి పనులు పరుగోడుకు మంజూరు చేసినట్లు వివరించారు. తాలూకా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేంద్ర, రామూర్తి, పార్థసారథి, భాగ్యలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధికి నిధుల మంజూరు..

పట్టణ సమీపంలోని కొర్లకుంట చెరువు అభివృద్ధి పనులకు రూ.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చెరువులోని కంప చెట్లను తొలగించిన తర్వాత ఉద్యానవన నిర్మాణం చేపడుతామన్నారు. పట్టణ ప్రజల సేదతీరడానికి, పిల్లల ఆడుకోవడానికి ఏర్పాట్లు జరగనున్నట్లు తెలిపారు. జడ్పీ సభ్యుడు లక్ష్మీనరసింహప్ప, కాంగ్రెస్ నేతలు అమరనాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వానరానికి సమాధి కట్టి పూజలు చేస్తున్న గ్రామస్థులు

పరిమళించిన మానవత్వం

హిందూపురం, హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ మండలం బేవనహళ్లి గ్రామంలో రెండు రోజుల క్రితం ఓ వానరం (కోతి) చనిపోయింది. దానిని ఇతర వానరాలు వెంట తీసుకొని చెట్లపై తిరుగుతుండటం గ్రామస్థులు గమనించి స్పందించారు. బుధవారం ఆ మృతి చెందిన వానరాన్ని కోతుల నుంచి వేరు చేసి గ్రామ సమీపంలో ఆనంద్, మంజునాథ్‌ల ఆధ్వర్యంలో సమాధి కట్టి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

FOR SALE

ఆపిల్ బేర్ మొక్కలు అమ్మబడును మరియు ఆపిల్ బేర్ ఫ్రూట్స్ కొనబడును. SBMS అనంతపురము. 9666265233, 9542264330.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Data Entry new Project available with High Payout & Long Term Contract Min 5- Systems & Office setup Mandatory ✆ 7330650753.

పుట్టగొడుగుల పెంపకం ద్వారా మీ ఇంటివద్దనే రోజుకు 500 నుంచి 5 వేలు వరకు సంపాదించండి. మీ వద్దకు వచ్చి మేమే కొంటాము. 1 రోజు శిక్షణ, ప్రభు మాష్రూమ్ ప్రొడక్ట్స్. ✆ 93923 71493.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥, ✆ 97059 29911.

సత్యదేవ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77995 01966.

COMPUTER EDUCATION

Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

REAL ESTATE

HOUSE FOR SALE

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

PLOT FOR SALE

అనంతపురం - బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కనకల Venture నందు Plots Salesకి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్ 9866190886.

TO-LET

రుద్రంపేట A.M.D. ఫంక్షన్‌హాల్ ప్రక్కన 14 సెంట్లు గోడౌన్ కలదు. నర్సరీకి, గోడౌన్‌కి, ఫ్యాక్టరీకి అనుకూలముగా కలదు. బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9908844099.

JOBS

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 26 మంది స్త్రీ/పు లు Urgentగా కావలెను. జీతం: 9,500+కమీషన్ 4,000 + ఫ్రీ రూమ్. అర్హత: 7th - డిగ్రీ (పాస్/ఫెయిల్) 32 సం॥లోపు వారు సంప్ర. సింధు ప్రమోషన్స్, సాయినగర్ 1వ క్రాస్, సిద్ధార్థ చెస్ట్‌కేర్ ఎదురులైన్‌లో, అనంతపురం. 8374891734.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

మా ఆఫీసునందు (Hyd, బెంగళూర్) పనిచేయుటకు లేడి టెలికాలర్స్ కా॥ తెలుగు, కన్నడ మాట్లాడగలిగే వారు అర్జంటుగా కావలెను. జీ: 10 వేలు. రూం+ మీల్స్ ఫ్రీ. Q: 10th- డిగ్రీ. ✆ 7330266175

ఝాన్సీలక్ష్మీ కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ విహాన్ సియస్‌సిలో అకౌంటెంట్‌గా పనిచేయుటకు B.Com, Tally ఉన్నవారు కావలెను. జీతం: 5,775/- ఆసక్తి కలవారు బయోడేటాను క్రింది మెయిల్‌కు పంపగలరు. jlcbovihaan@gmail.com. చివరితేది: 20-08-2017. 9550085802, 9959494840.

ప్రముఖ MNC కంపెనీల నందు వర్క్ చేయుటకు సూపర్ వైజర్స్ & స్టోర్‌కీపర్స్ MC వర్కర్స్ కావలెను. Any Qualification. Ph: 9985651855, 9393638164.

Hydలో 5 Star Hotelsలో ఫిలిం యాక్టర్స్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. వ॥ 18-30 సం॥ రూం + మీల్స్ ఫ్రీ. జీ॥ 12000-14500/- ✆ 9705747453/ 7036016128.

జాబ్ చేయుటకు 10th to PG అర్హత కలిగిన యువతీ, యువకులు హైదరాబాద్, బెంగళూరు నందు ప్రైవేటు జాబ్స్ కోసం సంప్రదించండి. Ph: 8885532257, 08554 - 232979.

న్యూ పెన్నాసిమెంట్ ఇండస్ట్రీలో సెక్యూరిటీ గార్డుగా పని చేయుటకు ఆసక్తిగల వారు నేటివిటి సర్టిఫికేట్, SSC పాస్ సర్టిఫికేట్, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఎత్తు 5.6 గల వారు సం॥ ✆ 9963474016, 9346350516.

Urgently Required Fresh/ Experienced Female Graduates to work in Chikkaballapur, Good Salary Fluent in English. Call: 7815055559.

Wanted Lady Graduates /Post Graduates / D.Ed. Candidates for Primary Classes and Tutors in Anantapur. Cont: 9701438600.

SECURITY GUARDS

రుద్రంపేట నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. అర్హత 10th P/F, ఎత్తు: 5.6 నగరవాసులు మాత్రమే సంప్రదించండి. Ph: 8341006131, పవన్.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిందే



సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన స్థితిగతులు, మెరుగైన జీత భత్యాల కోసం కేంద్రం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన నివేదికను తక్షణమే అమలు చేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతన సవరణ తక్షణం జరగాలని కోరుతూ అనంతలోని తపాలాశాఖ ప్రధాన కార్యాలయం ఆవరణలో బుధవారం జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడీఎస్‌లకు సివిల్ హోదా, బ్రాంచి పోస్టాఫీసుల్లో కనిష్ఠంగా 5 గంటలు పని తదితర అంశాలపై కేంద్రం ఒక నిర్ణయం తీసుకోవాలని కొంతకాలంగా ఉద్యమాలు చేస్తున్నా కేంద్రం స్పందించలేదన్నారు. కమలేష్ కమిటీ తన నివేదికను కేంద్రానికి అందజేసి 55 రోజులు గడుస్తున్నా ఫలితం లేదన్నారు. దీంతో సమ్మెకు దిగాల్సిన పరిస్థితి లేదన్నారు. తపాలా ఉద్యోగుల సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, నాగేశ్వర్, చంద్రమోహన్, రాఘవేంద్రప్రసాద్, పలువురు జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్‌యూ జీడీఎస్ ఉద్యోగుల మద్దతు

ఎన్‌యూ జీడీఎస్ ఉద్యోగులు విధులను బహిష్కరించి సమ్మెకు మద్దతు ఇచ్చారు. ఎఫ్‌ఎన్‌పీఓ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, ఎన్‌సీ శర్మ, ఆనంద్, దివాకర్ బాబు, గనేనాయక్, ఆనంద్ తదితరులు తమ మద్దతు ప్రకటించారు.

సమ్మె విజయవంతం.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో గ్రామీణ పోస్టాఫీసుల్లో బట్వాడా పూర్తిగా నిలిచిపోయింది. రైల్వే సార్టింగ్ కార్యాలయం నుంచి బ్రాంచి పోస్టాఫీసులకు, ఇక్కడి నుంచి ఆర్ఎంఎస్‌కు పోస్టు బట్వాడా పూర్తిగా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 850 బ్రాంచి పోస్టాఫీసుల్లోని 2,500 మంది సిబ్బంది విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.

చోదక అనుమతుల మంజూరు



రవాణా శాఖ కార్యాలయానికి వచ్చిన చోదకులు

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: అనంత నగరం రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం 50 మంది ఆటో డ్రైవర్లకు తాత్కాలిక సరకు రవాణా వాహనాల చోదక అనుమతులు మంజూరు చేశామని ఉప కమిషనర్ డాక్టర్ సుందర్ తెలిపారు. నాన్ ట్రాన్స్‌పోర్టు లైసెన్సు కలిగిన ఆటో డ్రైవర్లకు లైసెన్సుల మంజూరుకు ఈనెల 16 నుంచి ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహిస్తున్నారు. 19 వరకు మేళా కొనసాగుతుంది.

ఆకాశవాణిలో కొత్త కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే : అనంతపురం ఆకాశవాణి ఈనెల 18 నుంచి కొత్త కార్యక్రమాలను ప్రసారం చేయనున్నట్లు ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వెంకటరాణి పేర్కొన్నారు. బుధవారం ఆమె నూతన కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ప్రతి ఆదివారం ఉదయం 9.30కి దిక్సూచి, మంగళవారం ఉదయం 9.30కి మన ఆలయాలు, శుక్రవారం ఉదయం 9.30కి మధురం మధురం ఈసమయం కార్యక్రమాలు ప్రసారం కానున్నాయి. సోమ, బుధవారం సాయంత్రం 5.30కి మీతో ఆకాశవాణి, శుక్రవారం సాయంత్రం 5.30కి, వినిపించు కార్యక్రమాలు ప్రసారం కానున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఆదివారం రాత్రి 10 నుంచి 11 గంటల వరకూ శ్రోతలు ఉత్తరాల ద్వారా కోరిన సినిమా పాటల కార్యక్రమం అభిలాష ఉంటుందన్నారు.



వెంకటరాణి

రెండేళ్లలోనే నంద్యాల అభివృద్ధి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, రెండేళ్లలో రూ.1,400 కోట్లు ఖర్చు పెట్టి అభివృద్ధి చేసి చూపించామని కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌరసంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. బుధవారం అనంతపురంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాలలో అడుగు పెట్టలేదన్నారు. జగన్ గల్లీ గల్లీ తిరుగుతూ నానాపాట్లు పడుతున్నారన్నారు. ఇప్పటికే 20 వేల ఇళ్లు మంజూరు చేశాం. ఇంటింటికి కొళాయిలు ఇచ్చాం. ఇంత అభివృద్ధి చేస్తే ప్రభుత్వంపై జగన్ లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం, నమ్మకం ఉందన్నారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా నైతిక మద్దతు తెదేపాకే ఉందన్నారు. అత్యధిక మెజారిటీతో నంద్యాలలో గెలుస్తామని మంత్రి కాలవ ధీమా వ్యక్తం చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం ఆర్టీసీ: ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం రీజియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీలో రీజినల్ అధ్యక్షుడు బాలయేసు, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి పి.రామాంజనేయులు, ప్రచార కార్యదర్శి మురళినాయక్, ఉపాధ్యక్షులు నాగన్న, రామాంజనేయులు, నారాయణ, మూర్తి, రాష్ట్ర కార్యదర్శులుగా పెద్దన్న, మూర్తి, జూలానాయక్, కెఎస్‌మూర్తి తదితరులను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకులు తెలిపారు.



మాట్లాడుతున్న అంకాల్‌రెడ్డి

పండ్ల తోటల రైతులను ఆదుకోండి

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: జిల్లాలో సాగైన పండ్ల తోటలకు నీరందేలా చూడాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి అధికారులను కోరారు. అరవిందనగర్‌లోని భాజపా జిల్లా కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ పంపిణీలో రూ.కోట్లు అనర్హులకు అందించారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల అమలులోనూ స్థానిక ప్రజాప్రతినిధులు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. చాగల్లు, పెండేకల్లు తదితర రిజర్వాయర్లకు నీరివ్వకుండా గొల్లపల్లికి ఇస్తామని మంత్రి కాలవ శ్రీనివాసులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హామీ ఇవ్వడం చూస్తే.. ఈ ప్రభుత్వం ఒక ప్రాంతానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. జిల్లా అంతటినీ సమానంగా చూడాలన్నారు.

19న ఉరవకొండలో విస్తారయోజన

ఈనెల 19న విస్తార యోజన కింద ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ కమిటీల సమ్మేళనం జరుగుతుందని అంకాల్‌రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథిగా జాతీయ మహిళామోర్చా ప్రతినిధి, మాజీ కేంద్ర మంత్రి పురంధేశ్వరి పాల్గొంటారని చెప్పారు.

రెండు రోజుల్లో విత్తన సరఫరా

(మొదటి పేజీ తరువాయి) రాయితీలను అందించి ఆదుకొంటామని మంత్రి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. 'అదనుంది..ఆసరా లేకుంది!' శీర్షికన బుధవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి మంత్రి కాలవ స్పందించారు. కలెక్టర్ వీరపాండియన్, జేడీఏ శ్రీరామ్మూర్తితో వేర్వేరుగా ప్రత్యామ్నాయ విత్తన నిల్వలు, సరఫరా తీరుపై ఆరా తీశారు. అనంతరం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాలకృష్ణతో మాట్లాడారు. ఈక్రమంలో బుధవారం మధ్యాహ్నం రహదారుల, భవనాల శాఖ అతిథి గృహంలో ఎంపీ నిమ్మల కిష్టప్ప, జేడీఏ శ్రీరామ్మూర్తి, డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లుతో కలిసి విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రైతులకు 12 రకాల విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్‌లో వర్షాలు పడక భూములు సాగుకు నోచుకోలేదనీ.. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలే శరణ్యమన్నారు.

17, 18న విత్తు రాక...: ఈనెల 17, 18 తేదీల్లో జిల్లాకు విత్తనం చేరుతుందనీ.. అవసరమైన విత్తనాలను పూర్తిస్థాయిలో సమకూరుస్తామని చెప్పారు. విత్తనాలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.115 కోట్లు రాయితీ నిధులు మంజూరు చేయగా, అందులో ఒక్క అనంతపురం జిల్లాకే రూ.86.15 కోట్లను మంజూరు చేశామన్నారు. ఉలవ రూ.8,900, అలసంద రూ.7,100, జొన్నలు, కొర్రలు రూ.3,300 చొప్పున క్వింటా కొనుగోలు చేసి రైతులకు ఉచితంగా విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు. జిల్లాకు ఉలవలు 50 వేల క్వింటాళ్లు, అలసంద 19 వేల క్వింటాళ్లు, కొర్రలు 2,500 క్వింటాళ్లు, జొన్న 450 క్వింటాళ్లను విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. అవకతవకలకు తావులేకుండా బయోమెట్రిక్ ద్వారా పంపిణీ చేస్తామని వివరించారు. జిల్లా పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామనీ.. రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలనీ. . ప్రత్యామ్నాయ పంటలు బాగా పండి రైతులకు ఉపశమనం కలిగిస్తాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రన్న బీమా పథకంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత మార్పు చేసిందని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో గతంలో సహజ మరణానికి రూ.30 వేలు చెల్లించే వాళ్లమనీ.. ఆ మొత్తాన్ని పెద్దకర్మ నాటికే ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈవిషయాన్ని వెలుగు సిబ్బంది, బీమా మిత్రులు అప్రమత్తంగా ఉండి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని మంత్రి సూచించారు.

ఉపాధి... ఏ'మది'?!

(మొదటి పేజీ తరువాయి) కూడా కేంద్ర బృందం వస్తోందనే సమాచారం రావడంతో ఇక్కడి యంత్రాంగంలో అలజడి మొదలైంది. క్షేత్ర స్థాయి ఉద్యోగుల్లో గుబులు పుట్టింది. ఎక్కడ ఏం బయట పడుతుందో అనే భయం వెంటాడుతోంది. రెండు వారాలుగా 'కూలీ' కూడా చెల్లించడం లేదు. నిధుల కొరత ఏర్పడింది. కూలీల కంటే.. మెటీరియల్ చెల్లింపులే ఎక్కువ ఉందనే విషయాన్ని కేంద్రం పసిగట్టింది.

సొంత పథకాలపై ప్రభావం...

రాష్ట్ర ప్రభుత్వం సొంత పథకాలకు 'ఉపాధి' నిధులను మళ్లించిందనే దానిపై అధ్యయనం చేసేందుకే ఈ బృందం వస్తోంది. చంద్రన్న బాట కింద గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రహదారులు, అంగన్వాడీ కేంద్రాల భవనాలు, గృహ నిర్మాణం, పంచాయతీ కార్యాలయాలు, స్త్రీశక్తి భవనాలు, నీటి తొట్టెలు, వర్మి కంపోస్టు.. వంటి వాటికి ఉపాధి నిధులను వెచ్చిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్రం తన వాటా 90 శాతం విడుదల చేసినపుడు సొంత పథకాలకు ఎలా ఖర్చు చేస్తారనే దానిపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాదు... క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా నిధులు వ్యయం చేస్తున్నారనే అభియోగాలు కూడా ఉన్నాయి. రెండు రోజుల్లో వచ్చే కేంద్ర అధ్యయన బృందం వీటన్నింటిని నిశితంగా పరిశీలించనుంది. ఈ బృందం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సొంత పథకాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం లేకపోలేదని ఓ సీనియర్ అధికారి పేర్కొనడం గమనార్హం.

నివేదిక మేరకే నిధులు...

రెండు వారాలుగా కేంద్రం నయా పైసా విడుదల చేయలేదు. ఇప్పటి దాకా జిల్లాలో కూలీల వేతనం, మెటీరియల్ చెల్లింపులకు సంబంధించిన బకాయిలు రూ.78.37 కోట్లు ఉంది. ఇందులో అత్యధికం కూలీల బకాయిలే ఉండటం విశేషం. మెటీరియల్‌కు సంబంధించిన నిధులు ఎప్పటికపుడు చెల్లిస్తూ వచ్చారు. 8.54 లక్షల పని దినాలకు ఈ బకాయిలు చెల్లించాలి. జిల్లాలో క్రమంగా 2.83 లక్షల కుటుంబాల్లో 4.99 లక్షల మంది కూలీలు పని చేస్తున్నారు. తీవ్ర వర్షాభావంతో ఉపాధి పథకమే ఏకైక దిక్కుగా మారింది. ఈ క్రమంలో నిధులు రాకపోవడం... బకాయిలు చెల్లించకపోతే కూలీల జీవనం ఏంటనేది ఇపుడు ప్రశ్నార్థకం. అంతేకాదు... తెదేపా అధికారంలోకి వచ్చాక జిల్లాలో వ్యయం చేసిన తీరును కూడా పరిగణనలోకి తీసుకుంటే... 2014-15లో రూ.339.19 కోట్లు, 2015-16లో రూ.434.6 కోట్లు, 2016-17లో రూ.543.97 కోట్ల మేర ఖర్చు పెట్టారు. గతంలో ఎపుడూ లేనివిధంగా మన జిల్లాలో పంట సంజీవని సేద్యపు కుంటలకే వ్యయం చేశారు. సీసీ రహదారులకు తక్కువే. మరో వైపు... రికార్డులు, దస్త్రాలు, పంచాయతీ తీర్మానాలు, ఎఫ్‌టీఓ, పనుల ప్రారంభ లేఖలు.. ఇత్యాధి వాటిని పక్కాగా ఉంచాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయి సిబ్బందికి ఆదేశాలు పంపారు. కేంద్రం బృందం ఏ ప్రాంతానికి వెళ్తుందో ఎవరికి తెలీదు. నేరుగా వారే ఎంపిక చేసుకుని వెళ్తుంది. అందుకే జిల్లాంతటా సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

గుడ్లు తేలేయాల్సిందే..



పామిడి: "పామిడి పరిధిలోని పెన్నానదిలో రెండో కాలువ వద్ద పాడైన కోడిగుడ్లను సంచుల్లో తెచ్చి పారబోశారిలా. . విశ్వసనీయ సమాచారం మేరకు కోడిగుడ్లు చెడిపోయి పగుళ్లు వస్తుండటంతో వాటిని అక్కడ పడేసినట్లు తెలిసింది. వారానికి ఒకసారి ఇవ్వాల్సిన కోడిగుడ్లను ఒకేసారి పెద్దమొత్తంలో ఇవ్వడం.. కోడిగుడ్లను నిల్వ ఉంచడానికి ఎలాంటి సౌకర్యం లేకపోవడమే దుస్థితికి కారణమైంది."

"నార్పల మండలంలో మొత్తం 4,705 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తింటున్నారు. ఇక్కడ వారానికి మూడు కోడిగుడ్లు అంటే ఈనెల 1న మొత్తం 14,115 కోడిగుడ్లు ఆయా పాఠశాలలకు అందాలి. మొదటి వారంలో ఒక్క కోడిగుడ్డు కూడా అందలేదు. రెండో వారం అంటే... ఈనెల 8 నుంచి ఇవ్వడం మొదలుపెట్టారు. మూడోవారం ఈనెల 15తో మొదలవగా సోమ, మంగళవారాలు సెలవులు కావడంతో బుధవారం కూడా సరఫరా చేయలేదు. మరికొన్ని ప్రాంతాల్లో రెండు వారాలకు ఓసారి సరఫరా చేయడంతో గుడ్లు వాసన వస్తున్నాయనీ.. వీటితో ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహించాలంటూ ఆయా మండలాల సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిలదీస్తున్నారు." *- న్యూస్‌టుడే, అనంతపురం విద్య*

చూడటానికే రసం..



కదిరి: తనకల్లు ఉన్నత పాఠశాలలో 440 మంది విద్యార్థులు చదువుతున్నారు. నిబంధనల మేరకు బుధవారం అన్నంతోపాటు ఆకుకూర పప్పు, గుడ్డు వడ్డించాల్సి ఉంది. ఆకుకూర స్థానంలో అన్నం, గుడ్డు మాత్రమే వడ్డించారు. అయితే ముద్ద కట్టిన అన్నం, చూడటానికే రసం అన్నట్టు చేశారు. వారానికి ఒక గుడ్డు మాత్రమే ఇస్తున్నారని పిల్లలు వాపోయారు. చాలాసార్లు ఏజెన్సీ నిర్వాహకులకు చెప్పినా స్పందన లేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

గుర్తుకొస్తేనే గుడ్డు!

పరిశీలన



అనంతపురంలోని ఆర్.ఎం.హెచ్.ఎస్. వద్ద ఓ వైపు సైకిళ్లు.. ఇంకొక వైపు ప్రవహించే నీటి చెంతనే భోజనం

- ❑ రుచి, శుచి, శుభ్రత కరవు
- ❑ కడుపు నింపని మధ్యాహ్నం
- ❑ కోడిగుడ్డు దక్కేది అప్పుడప్పుడే..

మధ్యాహ్న భోజనం రోజురోజుకు మిథ్యాహ్న భోజనంగా మారిపోతోంది. పర్యవేక్షణ కొరవడటంతో విద్యార్థులకు వేడి వేడి భోజనం అందడం లేదు. చాలా పాఠశాలల్లో రుచి, శుచి, శుభ్రత ఊసే లేదు. వాస్తవానికి మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందజేస్తే పేద బిడ్డలకు నిండైన పౌష్టికాహారం అందుతుందన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన. మెనూ మాకెందుకు పెట్టిందే తిను అనే చందంగా మారిపోయింది. మధ్యాహ్న భోజనంలో అక్రమాలు అరికట్టాలని ఒక్కోసారి ఓ నిర్ణయాన్ని తీసుకొని అమలు చేస్తే పర్యవేక్షణ, నిఘా నిద్ర పోవడంతో సరికొత్త భాష్యం వెతుకుతూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈనెల 1 నుంచి కోడిగుడ్లకు ఒక్కో వారం ఓ తరహా ముద్ర వేసి పంపాలని నిర్ణయించినా చాలా మండలాల్లో నిర్ణీత సమయానికి అందకపోవడంతో అసలుకే ఎసరు పెడుతున్నారు. జిల్లాలో పేద బిడ్డలకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరు తెన్నూ.. ఆయా ఏజెన్సీలు ఎలా అక్రమాలకు పాల్పడుతున్నాయి.. వారానికి మూడు కోడి గుడ్ల సరఫరా ఎలా ఉందో 'న్యూస్‌టుడే' క్షేత్ర స్థాయి పరిశీలనలో పలు అవకతవకలు వెలుగు చూశాయి.

సరిపడా అందని 'అండ'...

ఆగస్టు 1 నుంచి వారానికి సరిపడా గుడ్లు ఆయా పాఠశాలలకు కచ్చితంగా సరఫరా చేయాల్సి ఉంది. చాలా మండలాల్లో సమయానికి గుడ్లు అందడం లేదు. నార్పల, అగళి, మడకశిర, ధర్మవరం ఇలా వివిధ ప్రాంతాల్లో సమయానికి అందలేదు. ఈ వారంలో పంపిణీకి సంబంధించి సోమవారానికే కోడిగుడ్లు రావాల్సి ఉండగా ఇంత వరకు ఒక్క పాఠశాలకు కూడా కోడిగుడ్లు సరఫరా కాలేదు. ఆగస్టు 15న కోడిగుడ్డుతో సహా భోజనం పెట్టి పంపాల్సి ఉండగా కొన్ని చోట్ల మాత్రమే పెట్టారు. ఇక గుడ్లు కూడా ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరఫరా చేయడం లేదని అడిగితే అదనంగా బిల్లు ఇవ్వాల్సిందే అని చెబుతుండటంతో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వారానికి మూడు గుడ్లు ఇవ్వలేక పోతున్నారు. మూడేళ్ల కిందటి డైస్ లెక్కల ఆధారంగా గుడ్లు సరఫరా చేస్తుండటంతో ఈపరిస్థితి నెలకొంది.

ఇదీ మెనూ!

- **సోమవారం:** అన్నం, సాంబారు, గుడ్డు
- **మంగళవారం:** అన్నం, కూర
- **బుధవారం:** అన్నం ఆకుకూరలతో పప్పు, గుడ్డు
- **గురువారం:** అన్నం, సాంబారు
- **శుక్రవారం:** అన్నం, కూర, గుడ్డు
- **శనివారం:** అన్నం, ఆకుకూరలతో పప్పు

నాణ్యత.. శుభ్రత ఏదీ?

గతంలో కోడిగుడ్లను ఆయా పాఠశాలల్లోని వంట ఏజెన్సీ వారే సరఫరా చేసే వారు. తాజాగా ఇతర ఏజెన్సీలకు ఇచ్చారనే కారణంతో నాణ్యత తగ్గిపోయింది. ఒక్కోసారి ధరలు పెరిగాయనే కారణంతో నీళ్ల చారు, మజ్జిగతో సరిపెడుతున్నారు. వారానికి మూడుసార్లు గుడ్డు ఇవ్వాల్సి ఉండగా.. వారమంతా మెనూ నుంచి కోడిగుడ్ల లెక్క తొలగిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలకు రోజుకు ఒక్కో విద్యార్థికి రూ. 6. 48 ఖర్చు చేస్తుండగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ. 8. 53 చొప్పున నిధులు అందజేస్తున్నారు. ఇందులో కోడిగుడ్డు ధర రోజుకు రూ. 2. 35 తీసేసి ప్రాథమిక పాఠశాలలకు రూ. 4. 13, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రూ. 6. 18 చొప్పున అందజేస్తున్నారు. గతంలో కోడిగుడ్డు సక్రమంగా ఇవ్వకపోయినా భోజనం కొంత నాణ్యత ఉండేది. తాజాగా మరీ దిగదుడుపుగా మారింది. కోడిగుడ్లు చాలా చిన్నగా వస్తున్నా పట్టించుకోవడం లేదు. మధ్యాహ్న భోజనం శుభ్రంగా వండి వడ్డించడానికి మొత్తం 23 రకాల నిబంధనలు ఉన్నా పాటించడం లేదు.

సరిపడా ఇవ్వాల్సిందే

గుడ్లు ఎలా పడితే అలా ఇస్తే ప్రధానోపాధ్యాయులు అంగీకరించొద్దు. కచ్చితంగా వారానికి ఓసారి మాత్రమే గుడ్లు సరఫరా చేయాలి. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే వారికి సరిపడా గుడ్లు ఇవ్వాలి. ఎన్ని గుడ్లు సరఫరా చేసిందీ ప్రధానోపాధ్యాయులు సంతకం చేసి ఇవ్వాలి. ప్రతి పాఠశాలలో మెనూ పాటించాల్సిందే. విద్యార్థులకు రుచి, నాణ్యత, వేడివేడిగా పరిశుభ్రంగా ఉన్న మధ్యాహ్న భోజనం అందివ్వాలి.

- లక్ష్మీనారాయణ, డీఈ

పథకం అమలయ్యే పాఠశాలలు	3,798
ప్రాథమిక	2,708
ప్రాథమికోన్నత	551
ఉన్నత	539
భోజనం తినే పిల్లలు	3,28,762
ఏడాదికి బడ్జెట్	రూ. 52 కోట్లు

దాచేందుకు చోటేదీ?



పామిడి: ఈ నెల 3న స్థానిక టి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 15 రోజులకు ఒకేసారి 5,600 కోడిగుడ్లను సరఫరా చేశారు. 50 శాతం ఉండాల్సిన గుడ్లు 30 శాతం ఉంటూ మరీ చిన్నగా ఉన్నాయి. వాటిని కంప్యూటర్ గదిలో ఉంచారు. 15 రోజులకు సంబంధించి ఒకేసారి గుడ్లు రావడంతో వాటిని నిల్వ ఉంచడం ప్రధానోపాధ్యాయులకు కష్టంగా మారింది. ఇప్పటికే గుడ్లు కంపు కొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

పప్పన్నంతో సరి...

ధర్మవరం పట్టణం: ఈ చిత్రంలో మధ్యాహ్న భోజనం తింటోంది ధర్మవరంలోని ఉర్దూ పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. ఈ పాఠశాలలో బాలికలు 23 మంది, బాలురు 30 మంది చదువుతున్నారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని మధ్యాహ్న భోజన ఏజెన్సీ అందిస్తున్నారు. బుధవారం కోడిగుడ్డు విద్యార్థులకు అందించాలి. ఏజెన్సీ సరఫరా చేయక పోవడంతో పప్పు, అన్నంతో విద్యార్థులు సరిపెట్టుకున్నారు. గత వారంలో ఇందిరమ్మ కాలనీ, వైఎస్సార్ కాలనీల్లో ఒక వారం కోడిగుడ్లు (238 మంది విద్యార్థులకు) సరఫరా చేయడం లేదు. అంతేకాదు.. కోడిగుడ్లు చిన్న సైజులో సరఫరా చేస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ధరల ప్రభావంతో నాణ్యత లేని కూరగాయలతో వంటలు చేస్తున్నారు. సగానికి పైగా పాఠశాలల్లో మెనూ పాటించకుండా నీళ్ల రసం.. ముద్ద, చట్నీ చేసి వడ్డిస్తున్నారు.



గుడ్డుకు గుండు సున్నా

కదిరి: స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో 120 మంది చదువుతున్నారు. మెనూ ప్రకారం కాకుండా అన్నం, కూర మాత్రమే వడ్డిస్తున్నారు. గుర్తుకొచ్చినప్పుడు గుడ్డు ఇస్తున్నారు. ఏజెన్సీ వారు ఏడెనిమిది పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తుండటంతో ఒక పాత్రలో అన్నం, మరోపాత్రలో కూర ఆటోలో తెచ్చిపెట్టి వెళ్తున్నారు. పిల్లలు తిన్న తర్వాత మళ్లీ వచ్చి పాత్రలు తీసుకెళ్తున్నారు. బుధవారం అన్నం, సాంబారు మాత్రమే పిల్లలకు పెట్టారు. గుడ్డు సంగతి మరచారు. వంద మందికి పైగా ఉన్న పిల్లలకు చిన్న పాత్రలో తెచ్చిన భోజనం కూడా మిగులుతోందంటే భోజనంలో నాణ్యత ఏపాటిదో అర్థం చేసుకోవాల్సి ఉంది.



అడుగంటిన కణేకల్లు.. ఆగని కన్నీళ్లు



మురుగు కాలవ వద్ద వస్తున్న లీకేజీ నీటికోసం అవస్థలు

రాయదుర్గం పట్టణవాసులు తాగునీటి కోసం తల్లడిల్లుతున్నారు. నాలుగైదు రోజులకోసారి తాగునీరు వదులుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు అడుగంటాయి. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే కణేకల్లు సమ్మర్ స్టోరేజి ట్యాంకులో నీరు అడుగంటింది. దీంతో బురదనీరే వస్తోంది. ఈ నీరు తాగలేక పట్టణంలోని ప్రైవేటు వ్యక్తుల శుద్ధజల కేంద్రాల వద్దకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. పట్టణంలో కార్పొరేషన్ బ్యాంకు వద్ద లీకేజీ నీటి కోసం మురుగు కాలువ వద్ద ప్రజలు నానా తంటాలుపడుతున్నారు. పురపాలక సంఘం పాలకవర్గం, అధికారులు ప్రత్యమ్నాయ మార్గాలను ఏర్పాటు చేయకపోవటంతో పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పటం లేదు. ప్రస్తుతం పట్టణంలో ఒకే ప్రైవేటు నీటి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరాచేస్తున్నారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం



వేసవిని తలపించేలా.. బిందెల బారులు

యాంత్రీకరణకు బడ్జెట్	స్టేట్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద	సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్	ఇందులో రైతు రథం బడ్జెట్	ట్రాక్టర్ల పరికరాలకు	ఇతరత్రా
₹ 20.22 కోట్లు	₹ 12.85 కోట్లు (ఎస్‌డీపీ)	₹ 7.36 కోట్లు	₹ 6.90 కోట్లు	₹ 3.60 కోట్లు	₹ 11.72 కోట్లు



వ్యవసాయ యంత్రం.. లాభాల మంత్రం

రైతులకు రాయితీపై పరికరాలు

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం

నీ కోసం

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం యాంత్రీకరణకు శ్రీకారం చుట్టింది. రాయితీపై ఆధునిక సాంకేతిక పరికరాలను అందించాలని నిర్ణయించింది. వ్యవసాయ యాంత్రీకరణను ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తోంది. దీని వల్ల రైతులకు కూలీ ఖర్చులు, పెట్టుబడులు తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధనకు వీలవుతుంది. ఈ మేరకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను ఏటా అందిస్తోంది. ఖరీఫ్ పంటల సాగు సమయంలో రైతులకు వ్యవసాయ పరికరాలు ఎంతో అవసరం. 2017-18 ఏడాదికి వ్యవసాయ పరికరాల ధరలు, వాటిపై ఇస్తున్న రాయితీ రైతు చెల్లించాల్సిన మొత్తం వంటి వివరాలను ప్రభుత్వం ప్రకటించింది.



ట్రాక్టర్ గొర్రు

న్యూస్‌టుడే, పుట్టపర్తిగ్రామీణం

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ ఉప ప్రణాళిక(ఎస్ఎంఏఎం-సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్), ఎస్‌డీపీ కింద యాంత్రీకరణ పథకాలను అమలు పరుస్తోంది. ఇందుకు ఏటా నిధులను కేటాయించి పరికరాల కొనుగోలు సందర్భంలో రైతులకు రాయితీ వాటా మొత్తాలను చెల్లిస్తుంటుంది. ప్రస్తుతం జిల్లాకు రూ. 20.22 కోట్ల నిధులు యాంత్రీకరణకు కేటాయించారు. మొన్నటి వరకు ధరల నిర్ణయం, దరఖాస్తుకు అవకాశం లేకపోవడంతో రైతులు ఇన్నాళ్లు స్పష్టత కోసం నిరీక్షించారు. ప్రస్తుతం కీలక పరికరాల ధరలు ఇప్పటికే నిర్ణయించారు. రైతు చెల్లించాల్సిన వాటా వివరాలపైన మార్గదర్శకాలు వచ్చాయి.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లో

గతంలో వ్యవసాయ యంత్ర పరికరాలు కావాల్సిన రైతులు మీసేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకునేవారు. ఇందు కోసం నానా ఇబ్బందులు పడేవారు. ఒక్కోసారి మీసేవా సిబ్బంది తప్పులు నమోదు కారణంగా సవరణకు కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి. తాజా మార్గదర్శకాల ప్రకారం మీసేవా కేంద్రాలతో పాటు ఇంటర్నెట్ కేంద్రాలు, లేదా అంతర్జాల సౌకర్యం ఉంటే ఇంటి నుంచే దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. www.kisan.gov.in వెబ్ సైట్‌లోకి వెళితే అక్కడ రాష్ట్రం క్లిక్ చేస్తే జిల్లా పథకాలు, దరఖాస్తు ప్రతి, అందులో నింపాల్సిన వివరాలు వస్తాయి.




వెబ్‌సైట్, దరఖాస్తు విభాగం

పరికరాల ధరలు: ప్రభుత్వం యంత్ర పరికరాల ధరలను నిర్ణయించి ప్రకటించింది. ప్రస్తుత విధానం మేరకు రైతులు పూర్తి ధరను చెల్లించాలని మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఆయా సామాజిక వర్గాల మేరకు రాయితీలు వర్తిస్తాయి. యంత్ర పరికరాల ధరలు వివరాలు. లెవలింగ్ బ్లేడ్ రూ. 12,232, గుంటక రూ. 15,000, స్ప్రైక్ టూత్ హర్రో రూ. 9,975, కల్టివేటర్ రూ. 25,700, 5ఎంబి ప్లవ్ రూ. 25,000, బండ్ ఫార్మర్ రూ. 25,000, 2 ఫర్రో ఎంబి ప్లవ్ రూ. 26,775, సీడ్ డ్రిల్ రూ. 61,020 ఇంకా ఇలాంటి పరికరాలు ఎన్నో ఉన్నాయి.

ఎవరికి ఎలా అంటే

యంత్ర పరికరాలపై ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 70 శాతం, మహిళలకు 50 శాతం, ఇతరులకు 60 శాతం రాయితీ కల్పిస్తోంది.

నిధుల కేటాయింపు ఇలా



ప్రభుత్వం యాంత్రీకరణకు ఎస్ఎంఏఎం కింద రూ. 7. 36 కోట్లు, ఎస్‌డీపీ కింద రూ. 12. 85 కోట్లు కేటాయించింది. ఇందులో రైతు రథం పథకం కింద రూ. 6. 90 కోట్లు కేటాయించింది. ఇందులో ట్రాక్టర్ల పరికరాలకు రూ. 3. 60 కోట్లు కేటాయించింది. క్రషర్లకు రూ. కోటి, స్ప్రేయర్లకు రూ. కోటి, రోటో వేటర్స్‌కి రూ. కోటి, పవర్ ట్రిల్లర్లకు రూ. 30 లక్షలు ఇచ్చింది. ట్రాక్టర్ పరికరాలు, రైతు రథం ట్రాక్టర్లకి మొత్తం రూ. 10. 50 కోట్లు. ఇతరత్రా వ్యవసాయ పరికరాలకు మిగిలిన బడ్జెట్ ఖర్చు చేయవచ్చు.



పూర్తి ధర చెల్లిస్తేనే పరికరాలు, రాయితీ

మొన్నటి వరకు ఆన్‌లైన్‌లో యంత్ర పరికరాలకు సంబంధించి రైతు వాటా చెల్లిస్తే రాయితీపై పరికరం ఇచ్చేవారు. కొత్తవిధానం అమల్లోకి వచ్చాక రైతు పరికరం మొత్తం ధర చెల్లించాకనే రాయితీ ఖాతాకు జమ చేస్తారు. చెల్లించే సొమ్ము రైతు ఖాతా నుంచే చెల్లించాలి. రాయితీ సొమ్ము అదే ఖాతాకు పరికరంతోపాటు జమ చేస్తారు.



డివిజన్ అధికారులకు సమాచారం లేదు

యంత్ర పరికరాల బడ్జెట్, ధరలు, దరఖాస్తు విధానంపై మండల, డివిజన్ స్థాయి అధికారులకు సరైన సమాచారం లేదు. దరఖాస్తు ఎక్కడ చేసుకోవాలో వారికే స్పష్టత లేదు. ఆన్‌లైన్‌లో రైతులు దరఖాస్తు చేసుకోవడం తలకు మించిన కష్టమే. మొత్తం డబ్బు చెల్లించాలంటే రైతు ముందుకొచ్చే అవకాశాలు అంతంత మాత్రమే. అసలు పథకం, బడ్జెట్ ఇతరత్రా కనీస అవగాహన లేకపోవడం గమనార్హం. ఖరీఫ్ కాలంలో రెండున్నర నెలలు గడిచేపోయింది. ఇప్పటికీ రాయితీ పరికరాలపై స్పష్టత లేదు.

పల్లెటూరి కుర్రాడే..

చదరంగంలో రాజు.. మంత్రి

● రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు ● కణేకల్లు విద్యార్థి కార్తీక్ ప్రతిభ



చదరంగం.. మేధస్సుతో ఆడే క్రీడ. శిక్షణ లేనిదే ఇందులో రాణించడం కష్టం. కానీ ఆ విద్యార్థి ఎలాంటి శిక్షణ లేకుండానే.. ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు తీసుకుని నిరంతరం సాధన చేస్తూ.. చదరంగం పోటీల్లో రాణిస్తున్నాడు. అతడే కణేకల్లు విద్యార్థి కార్తీక్. పల్లెటూరి కుర్రాడైనా చదరంగంలో సత్తా చాటుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయ ఢంకా మోగిస్తున్నాడు. అమెరికాలో జరుగుతున్న అంతర్జాతీయ చదరంగ పోటీల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతంలో మెరిసిన ఆణిముత్యంపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనమిది.



చదరంగ ఆటలో సాధన చేస్తున్న కార్తీక్

న్యూస్‌టుడే, కణేకల్లు

కణేకల్లు బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక్ పేదింటి బిడ్డైనా.. చదువు, క్రీడల్లో అతనిలో ప్రతిభకు కొదవ లేదు. ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న తపన, పట్టుదలే చదరంగం పోటీల్లో అతడిని విజయం వైపు నడిపిస్తున్నాయి. ఆ ఆటంటే అతనికి చిన్నప్పటి నుంచీ ఆసక్తి. అదే కార్తీక్ రాణించేందుకు దోహదపడుతోంది. నిరంతర క్రీడా సాధనతో నైపుణ్యం పెంపొందించుకొంటూ.. తన సత్తా చాటుతున్నాడు. పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల సహకారం, పీడీ గోపాల్‌రెడ్డి ప్రోత్సాహంతో ఆటలో మెలకువలు నేర్చుకున్నాడు. వారి సహకారంతో ఎక్కడ పోటీలు జరిగినా అక్కడికి వెళ్లి పాల్గొంటూ.. తన ప్రతిభను చాటుతూ.. పతకాలు అందుకొంటూ.. గ్రామానికి, పాఠశాలకు పేరుతీసుకొస్తున్నాడు. గత విద్యా సంవత్సరంలో జరిగిన జోనల్ గ్రిగ్స్, రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొని, విజయం సాధించి బహుమతులు అందుకొన్నాడు. 2015 డిసెంబరులో కళ్యాణదుర్గంలో జరిగిన గ్రిగ్స్ సీనియర్ చదరంగం పోటీలలో ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచి బహుమతిని అందుకొన్నాడు. 2016 జూన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, గుంతకల్లులో జరిగిన రాయలసీమ జిల్లాల చదరంగం పోటీలలో విజయం సాధించి 6వ స్థానంలో నిలిచాడు. గత అక్టోబరులో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన కడప జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచాడు. గత నవంబరు కంబదూరులో జరిగిన జోనల్ గ్రిగ్స్ చదరంగం పోటీలలోను ప్రథమ స్థానంలో గెలుపొంది, బహుమతిని అందుకొన్నాడు. గత ఏడాది డిసెంబరు విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో 6.5 పాయింట్లతో నాల్గో స్థానంలో, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రూ. 10 వేల నగదు ప్రోత్సాహాన్ని అందుకొని అందరి ప్రశంసలు అందుకొన్నాడు. అంతర్జాతీయ స్థాయి చదరంగ పోటీల్లో రాణించడమే తన ఆశయమని కార్తీక్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. విశ్వనాథ్ ఆనంద్ తనకు ఇష్టమైన క్రీడాకారుడని.. ఆయనలా ఎదగాలనే కోరిక ఉందని విద్యార్థి పేర్కొంటున్నారు.

దాటిన అదను...ప్రత్యామ్నాయ పంటలే దన్ను

కంది, కొర్ర, పెసర, సజ్జ సాగుకు అనుకూలం



కంది, అంతర పంటగా కొర్రసాగు

కదిరి, న్యూస్‌టుడే: వర్షాధార వాణిజ్య పంటగా సాగుచేస్తున్న వేరుసెనగ పంటకు అదను దాటింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 8 లక్షల హెక్టార్ల సాగు భూమిలో ఇప్పటిదాకా కేవలం 2.5 లక్షల హెక్టార్లలో మాత్రమే పంట సాగు చేశారు. జులై నెలలో వర్షం కురవక పోవటంతో మిగిలిన విస్తీర్ణంలో వేరుసెనగ సాగవలేదు. ఆగస్టు నెల సగం పూర్తయినా వానపడిన దుస్థితి నెలకొంది. మిగిలిన భూమి బీడుగా మారకుండా సాగవాలంటే ప్రత్యామ్నాయ, అంతర పంటల సాగే శ్రేయస్కరమని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ డి.సంపత్ చెబుతున్నారు.

చిరుధాన్యాల సాగు అనుకూలం

ఆగస్టు ఆఖరులోగా పదును వర్షం కురిసినా ప్రత్యామ్నాయ, అంతర పంటసాగుగా కంది, కొర్ర, పెసర, సజ్జ పంటలను సాగుచేసుకోవచ్చు. సాగునేలలో ఒకే రకం పంటను కాకుండా ఉన్న విస్తీర్ణంలోనే ఎక్కువ పంటలను సాగుచేసుకుంటే సురక్షితం, లాభదాయకంగా ఉంటుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో వర్షం కురిసినా కంది, ఆముదం వంటి పంటలు మంచి దిగుబడులతో ఆదాయం పొందే వీలుంటుంది. కనీసం ఎకరాకు రూ.5 నుంచి రూ.పది వేల దాకా పెట్టుబడి పోనూ మిగులు ఉంటుంది. కంది, ఆముదం ఏకపంటగా వేసుకుంటే లాభదాయకమే. అయితే ఈ పంటలు దీర్ఘకాలిక పంటలు కావటంతో నాలుగైదు నెలలు ఆగాల్సి ఉంటుంది. స్వల్పకాలిక పంటలైన కొర్ర, సజ్జ, పెసర, అలసందలను సాగుచేసుకుంటే ఎక్కువ పెట్టుబడి లేకుండా తక్కువ సమయంలో పంట చేతికొస్తుంది. లాభదాయకంగానూ, పశువులకు మేతకూడా ఉపయోగపడుతుంది.

అంతరసాగు ఇలా చేయాలి


అంతరసాగుగా చేసే పంటల్లో ఏడు కొర్రసాళ్లకు ఒక కందిసాలుగా విత్తుకోవాలి. వీటిలో కొర్ర మూడు, కంది ఐదు నెలలకు చేతికందుతుంది. ఇవి ఎర్రనేలల్లో మంచి ఫలితాన్నిస్తాయి. కొర్ర రెండు,మూడు నెలల్లో కోతకు వచ్చి ఎకరాకు 4 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చు. కిలో రూ.20కి అమ్మినా రూ.ఆరేడు వేలు చేతికొస్తుంది. పశుగ్రాసంగానూ ఉపయోగపడుతుంది. ఎకరాకు కంది, కొర్ర విత్తనం రెండేసి కిలోల చొప్పున అవసరం ఉంటుంది. ఈ పంటలకు ఎకరాకు వందకిలోల సూపర్ ఫాస్ఫేట్, యాభైకిలోల యూరియా, 25కిలోల పొటాష్‌ను దుక్కిలో వేసుకోవాలి. లేదంటే ఒకబస్తా డీఏపీతో పాటు 25కిలోల పొటాష్‌ను వేస్తే సరిపోతుంది. కొర్ర పిలక అడుగు దశ, గింజ పట్టు దశల్లో వర్షం కురిసినప్పుడు పదికిలోల యూరియా వేస్తే మంది దిగుబడి పొందే వీలుంటుంది. వేరుసెనగను సాగు చేయలేకపోయామన్న నిరాశ చెందకుండా రైతులు కంది, కొర్రపంటలను అంతర సాగు చేసుకుంటే బహుళ ప్రయోజనకరంగా ఉంటుందని శాస్త్రవేత్తలను పేర్కొంటున్నారు. నల్లరేగడి నేలల్లో కూడా పత్తికి బదులు ఈ పంట సరళి లాభదాయకం. ఈ పంట సరళిలో కొర్రకు బదులుగా సజ్జను సాగుచేసుకోవచ్చు.

వేరుసెనగ భ్రమలో ఉండిపోవద్దు

డాక్టర్ డి.సంపత్‌కుమార్, ప్రధాన శాస్త్రవేత్త



వర్షాధార మెట్టసాగు వేరుసెనగేనన్న భ్రమలోనే రైతులు ఉండిపోకూడదు. వాతారణ పరిస్థితులకు, కురిసే వర్షానికి అనుకూలమైన పంటలను సాగు చేసుకునేలా వ్యవసాయదారులు సిద్ధం కావాలి. ఆలస్యంగా కురిసే వర్షానికి అనువైన పంటలను ప్రత్యామ్నాయ, అంతర పంటలుగానే కాకుండా మిశ్రమ పంటలుగా సాగుచేసుకోవచ్చు. తద్వారా ఒకపంట దెబ్బతిన్నా మరో పంట చేతికంది నష్టం మూటకట్టుకోకుండా లాభదాయక దిగుబడులను పొందవచ్చు. నేలలో రోగాలను తగ్గించవచ్చు. భూసారాన్ని కాపాడుకోవచ్చు.



ఎమ్మెల్సీకి విన్నవిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు

డిగ్రీ కళాశాలల సమస్యలపై వినతి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాలల్లో నెలకొన్న సమస్యలపై తమ వాణి వినిపిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆర్ట్స్ కళాశాల, కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలలు, అధ్యాపకుల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. అధ్యాపకులకు పదోన్నతి కల్పించి ఫిట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో వసతి గృహం నిర్మాణానికి సహకరిస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. అతిథి అధ్యాపకులకు రెమ్యూనరేషన్ పెంపు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ముఖ్యమంత్రి, శాసన మండలి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.



ఉద్దేహాళ్‌లో వర్షానికి జలమయమైన సినిమా హాల్

బొమ్మనహాళ్‌లో భారీ వర్షం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఏకధాటిగా వర్షం పడటంతో కల్లుదేవనహళ్లి వర్షపాత నమోదు కేంద్రంలో 66 మి.మీ., బొమ్మనహాళ్‌లో 6.75 మి.మీ. వర్షపాతం నమోదు అయినట్లు ఏవో అహమ్మద్ బాష, ఏఈవో వెంకటనారాయణ తెలిపారు. పలు గ్రామాల్లో భారీ ఎత్తున వర్షం పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని దర్గా హొన్నూరు, గోవిందవాడ, ఉద్దేహాళ్, శ్రీరంగాపురం క్యాంపు, కొలగానహళ్లి, మైలాపురం, శ్రీధరఘట్ట, కల్‌హోళ, బండూరు, తారకాపురం, బొల్లనగుడ్డం తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లో వంకలు వాగులు పొంగి ప్రవహించాయి. పొలాల్లో కూడా భారీ ఎత్తున నీరు నిలిచింది. గోవిందవాడ గ్రామంలోని 200 ఎకరాలకు పైగా పంట జలదిగ్బంధంలో ఉన్నట్లు రైతులు తెలిపారు. పొలాల పక్కన ఉన్న వాగు కట్ట తెగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. ఉద్దేహాళ గ్రామంలో సినిమా హాల్ వద్ద నీరు భారీ ఎత్తున నిలిచింది. పాత మాగాణికి వెళ్లే కాలువలో వర్షపు నీటితో పొంగి ప్రవహించాయి. కొలగానహళ్లి, లింగదహాళ్ గ్రామాల్లో మొక్కజొన్న, వేరుసెనగ పంటల్లో నీరు నిలబడ్డాయి. ఉద్దేహాళ్‌లో వర్షం తాకిడికి తిప్పేస్వామి ఇల్లు కూలింది.



మాట్లాడుతున్న జేసీ-2

రైతుల సంక్షేమానికి పెద్దపీట

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రైతు ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం నిర్మాణాత్మక చర్యలు చేపట్టింది. ఇదే క్రమంలో రైతుల సంక్షేమానికి బృహత్తర పథకాలను అమలు చేస్తోందని జేసీ-2 ఖాజామొహిద్దీన్ పేర్కొన్నారు. బుధవారం పలు సేవా సంస్థల సారథ్యంలో ఐఎంఎ హాలులో కరవు ఉపశమన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ-2 మాట్లాడుతూ వివిధ కారణాలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ సంఖ్య ఇటీవల బాగా తగ్గింది. దీనికి ప్రభుత్వ ఉపశమన చర్యలే కారణమని ఉదహరించారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాలకు రూ.లక్ష నుంచి రూ.1.5 లక్షల దాకా సహాయం అందించిందని గుర్తు చేశారు. పిల్లల విద్య, వివాహాలకు కూడా ప్రత్యేక రుణాలు ఇస్తూ సహాయం అందిస్తోందన్నారు. అనంతరం సేవా సంస్థల సారథ్యంలో 54 మంది బాధిత కుటుంబ సభ్యులకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి కమలాకర్‌రెడ్డి, రెడ్స్ భానుజా, ఆర్డీటీ మల్లారెడ్డి, సీఐ ప్రసాద్, ఆషా కిషాన్ స్వరాజ్ కవిత, మానవహక్కుల వేదిక బాషా, చంద్రశేఖర్, రచయిత రమేష్‌నారాయణ, సత్యం గంభీర్ తదితరులు మాట్లాడారు.

ఏబీసీడబ్ల్యూఓ సస్పెన్షన్

లక్ష్మినగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ధర్మవరం డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏబీసీడబ్ల్యూఓ) పుల్లన్నను సస్పెండ్ చేస్తూ విజయవాడలోని బీసీ సంక్షేమశాఖ సంచాలకులు హర్షవర్ధన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారులకు తెలియకుండా ధర్మవరం నుంచి బత్తలపల్లికి కార్యాలయాన్ని మార్చడం, విధి నిర్వహణలో అలసత్వం తదితర కారణాలతో ఏబీసీడబ్ల్యూఓపై వేటు వేశారు. ఈ విషయాన్ని బీసీసంక్షేమశాఖ డీడీ రమాభార్గవి ధ్రువీకరించారు.

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో గురువారం ఉదయం 5 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 35 అభిషేకాలు, నాలుగు స్వర్ణకవచ సేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో బుధవారం 350మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 35 గదులను రిజర్వు చేసుకున్నట్లు ఆలయ వర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ.42738విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

మడకశిర మున్సిపాల్టీలో అక్రమాలపై దృష్టి

ఐదేళ్ల ఆర్థిక లావాదేవీలపై విచారణకు సన్నద్ధం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: మడకశిర పురపాలక సంఘంలో నిబంధనలకు విరుద్ధంగా గతంలో కొందరు సిబ్బంది విధులు నిర్వర్తించడంతో పాటు.. అప్పట్లో చోటుచేసుకున్న అవకతవకలపై పురపాలకశాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. దీనిపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఐదేళ్ల క్రితం మడకశిర పంచాయతీని మున్సిపాల్టీగా మార్చారు. మున్సిపాల్టీగా మార్చడంతో పాటు అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఇదే సమయంలో 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేశారు. ఈ నిధులను నిర్దేశించిన వాటికి ఖర్చు పెట్టకుండా నిబంధనలకు విరుద్ధంగా అప్పట్లో పనిచేసిన అధికారులు ఇతరత్రా పనులకు మళ్లించారు. దీనిపై అన్ని ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో అధికారులు మేనేజర్‌గా పని చేస్తున్న అధికారిణిపై వేటు వేశారు. ఆమెను తాత్కాలికంగా విధుల్లో నుంచి పక్కన పెట్టారు. ప్రస్తుతం పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా రాష్ట్ర స్థాయి అధికారి అయిన రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సౌకర్యాల అభివృద్ధి సంఘం ముఖ్య అధికారి అమరయ్యను నియమించారు. గత ఐదేళ్లలో మడకశిర మున్సిపాల్టీలో చోటు చేసుకొన్న ఆర్థిక అక్రమాలపైన విచారణ జరపాలని, మున్సిపాల్టీకి జరిగిన ఆర్థిక నష్టాన్ని గుర్తించాలని ఆదేశించారు. ప్రాథమిక విచారణ నివేదిక వచ్చేదాక అప్పట్లో మేనేజర్‌గా వ్యవహరించిన అధికారిణిపై సస్పెన్షన్‌ను కొనసాగించాలని సూచించారు. ఐదేళ్ల అక్రమాలపై విచారణకు ఆదేశించడంతో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అనేక అంశాలు బయటకు పడే అవకాశం ఉందని అక్కడ గతంలో పని చేసిన అధికారులు భయపడుతున్నారు. అప్పట్లో మడకశిర మున్సిపల్ కమిషనర్లుగా పని చేసిన పలువురు అధికారుల మెడకు ఉచ్చు చిక్కుకుంటుందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై త్వరలో విచారణ ప్రారంభం కానుంది. గత ఐదేళ్లకు సంబంధించిన అన్ని రికార్డులను బయటకు తీసి, విచారణ అధికారి వచ్చేలోపు సిద్ధంగా ఉంచాలని ప్రస్తుత మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నియమ, నిబంధనలు తెలియని కింది స్థాయి సిబ్బందిని ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్లుగా నియమించడంతో నిధుల వినియోగంలో పొరపాట్లుగా జరిగాయని, దీంతో వారు బలవుతున్నారని కొందరు సిబ్బంది అంటున్నారు. నిధుల వినియోగంలో నియమ, నిబంధనలు పట్టించుకోకుండా, అప్పట్లో నాయకుల ఆదేశాలనే పాటించటం వల్లే పరిస్థితి తలెత్తినట్లు తెలుస్తోంది.

గ్రామీణాభివృద్ధిలో బ్యాంకులే కీలకం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర గ్రామీణ బ్యాంకులదేనని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సీనియర్ కన్సల్టెంట్ మహమ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. గ్రామీణ బ్యాంకుల పాత్రపై అధ్యయనం చేయడానికి వచ్చిన విదేశీయుల బృందం ఖాన్ నేతృత్వంలో బుధవారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా నగరంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆర్ఎం జయసింహారెడ్డి తమ బ్యాంకుల ద్వారా గ్రామీణులకు అందిస్తున్న సేవలను వివరించారు. తక్కువ వడ్డీతో ఇళ్ల నిర్మాణాలకు రుణాలు, బ్యాంకులు లేని పల్లెల్లో బిజినెస్ కరస్పాండెంట్లు ఖాతాదారులకు అందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. అనంతరం సీనియర్ కన్సల్టెంట్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకులపై అధ్యయనం చేసిన తర్వాత బృందం సభ్యులు తమ దేశాల్లోనూ ఇలాంటి బ్యాంకింగ్ వ్యవస్థ అమలుకు సిఫారసు చేస్తారని చెప్పారు. 10 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశమైన ప్రతినిధులు

ఎంఆర్‌పై విస్తృత ప్రచారం

అనంతపురం(వైద్యం): తట్టు-రుబెల్లా(ఎంఆర్)పై మరింత విస్తృత ప్రచారం చేపట్టాల్సిన అవసరం ఉందని జేసీ రమామణి పేర్కొన్నారు. లయన్స్‌క్లబ్ ప్రదానం చేసిన ఎంఆర్ ప్రచార బ్యానర్లను బుధవారం ఆమె డీఎంహెచ్ఓ కార్యాలయ ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం వివిధ రూపాల్లో అందించిన ప్రచార సామగ్రి క్షేత్రస్థాయికి పంపారు. ఈ బ్యానర్లు మరింత ఉపయుక్తంగా ఉంటాయన్నారు. వీటిని ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలన్నారు. తట్టు, రుబెల్లా వ్యాధుల వల్ల కలిగే అనర్థంపై తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్రమణ, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ అనిల్‌కుమార్, డీఐఓ డాక్టర్ పురుషోత్తం, పీఓ డీటీటీ డాక్టర్ సుజాత, డబ్ల్యూహెచ్ఓ, యునిసెఫ్ ప్రతినిధులు డాక్టర్ రితేష్ బజాజ్, డాక్టర్ దిలీప్‌కుమార్, ఇన్‌ఛార్జీ డెమో ఉమాపతి, ఉప డెమో నాగరాజు, ఉప హెచ్ఈ గంగాధర్, సత్యనారాయణ, దేవప్రసాద్, డీపీఓ కిషోర్, వేమారెడ్డి, రాజు, డీపీహెచ్ఎన్ఓలు రాణి, లక్ష్మినరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*

★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*

★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857

వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: రూ.16,400 - 49,870

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్థీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యాజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12 సెప్టెంబరు*

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిక్స్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15 సెప్టెంబరు*

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.

✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.

✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.

✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.

✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.

✪ జువాలజీ - 1.

✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.

✪ మ్యాథమెటిక్స్ - 1.

✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.anu.ac.in

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)

✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ వెబ్‌సైట్: www.brau.edu.in

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) -1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: www.iimv.ac.in

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16}$ = 16 days

42. Side of the square
$= \sqrt{1024}$ = 32 cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32$ = 64 cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
$\Rightarrow$ 5x + 20 = 220 $\Rightarrow$ x = 40
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12}$ = 30 kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100}$ = 75 kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75$ = 45 kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore$ x = y

59. I. 9x – 4x = 54.55 + 15.45
$\Rightarrow$ 5x = 70 $\Rightarrow$ x = 14
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow$ y + 155 = 169
$\Rightarrow$ y = 169 – 155 = 14
$\therefore$ x = y

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, x < y

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 =$ 410

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ 77

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = 302

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 =$ 120

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ 734

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore$ 100% $= \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow$ x + 245 = 325
$\Rightarrow$ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow$ 10 x = 300° $\Rightarrow$ x = 30
$\therefore$ Required difference = 5x – x
$= 4x = 4 \times 30$ = 120"

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: careers.ecil.co.in

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం


– ఎమర్సన్


పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!





ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎండ రివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోంవర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?

a



b



c



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కరెంటుపోయినప్పుడు!
ఏది భిన్నం: c జతపరచండి: 1-డి, 2-సి,
3-ఎ, 4-బి ఎవరు నేను: Problem

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ **డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)**
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ **గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)**
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు –** మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) –** ఆహాతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్ –** ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్ –** టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **కడుపులో సునామీ... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా:ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

నిర్లక్ష్యం... శాఖోపశాఖలు

(మొదటి పేజీ తరువాయి) పీడీగా పనిచేసిన జుబేదా బేగం మే చివరిలో బదిలీపై కర్నూలుకు వెళ్లారు. దీంతో ఏపీడీ ఉషాఫణికిరణ్ గత నెల 10 వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూశారు. ఆ తర్వాత నుంచి ఆమె సెలవుపై వెళ్లారు. దీంతో అనంతపురం సీడీపీవోకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఈమెకు నిధులు డ్రా చేసే చెక్ పవర్ కూడా లేదు. దీంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేకున్నారు. అలాగే గతంలో జిల్లాలో అన్న అమృత హస్తం 10 ప్రాజెక్టుల పరిధిలో ఉండగా, ఇటీవలే దానిని మిగిలిన 7 ప్రాజెక్టుల్లో కూడా అమలు చేస్తున్నారు. చిన్నారులకు పక్కాగా కోడిగుడ్లు సరఫరా అవుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించాల్సి ఉంది. సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలి. అలాగే పీడీ కార్యాలయం నుంచి ఏరోజుకారోజు దస్త్రాలు ఈ ఫైలింగ్ జరగాలి. శాశ్వత పీడీ ఉండే వారి వద్ద డిజిటల్ కీ ఉంటుంది. కానీ తాత్కాలిక పీడీ కావడంతో ఇవేమీ లేకుండా పోయాయి. దీంతో ఈ కార్యాలయంలో ఈఫైలింగ్ పూర్తిగా ఆగిపోయింది.

సర్వ..'శిక్షే'

సర్వశిక్ష అభియాన్ కింద ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు తదితరాలు అన్నింటికి సంబంధించి అనేక పథకాలు, కార్యక్రమాలు అమలవుతున్నాయి. రూ.కోట్ల నిధులు ఈ శాఖకు ఉన్నాయి. ఇటువంటి కీలక శాఖకు జిల్లా సారథి లేరు. ఈ శాఖ జిల్లా పథక సంచాలకులు (పీడీ)గా దశరథరామయ్య కొనసాగుతుండగా.. ఆ శాఖ ఉన్నతాధికారులు జూన్ చివర్లో ఆకస్మిక తనిఖీ చేసి, వివిధ కారణాలు చూపించి దశరథరామయ్యను సరెండర్ చేశారు. ఆ తర్వాత ఆయన స్థానంలో బుక్కపట్నంలోని ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకుడు సుబ్రహ్మణ్యానికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో అప్పటి నుంచి ఈశాఖలో ప్రగతి మొక్కుబడిగా ఉంది. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులకు జీతాలు మంజూరైనా వాటిని ఇవ్వలేకపోతున్నారు. విద్యార్థులకు ఏక రూపదుస్తులు, కేజీబీవీల్లో సమస్యల పరిష్కారం.. ఇలా అన్నింటా ఎస్‌ఎస్‌ఏ వెనకపడింది. ఏదో నెట్టుకొచ్చే ధోరణిలో ఈశాఖ సాగుతోంది.

ప్రభవించని 'వెలుగు'..

జిల్లాలో 6.9 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్న 56 వేల పొదుపు సంఘాల బాధ్యతలు చూసే ఎంతో కీలకమైన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ-వెలుగు) పథక సంచాలకులు (పీడీ) పోస్టు రెండేళ్లకుగాపై ఖాళీగా ఉంది. 2015, మే 29 నుంచి ఈ శాఖ పీడీ పోస్టు ఖాళీగా ఉంది. ఏపీ సూక్ష్మనీటి సేద్యం శాఖకు చెందిన పీడీ వెంకటేశ్వర్లు అప్పటి నుంచి ఇన్‌ఛార్జి పీడీగా కొనసాగుతున్నారు. దీంతో ఈ శాఖపై పూర్తిస్థాయి పర్యవేక్షణ కొరవడిందనే చెప్పాలి. వెంకటేశ్వర్లు చూసే ఏపీఎంఐపీ కూడా కీలకమైనదే కావడంతో రెండింటికీ న్యాయం జరగడం లేదు. ఆయన డీఆర్‌డీఏ కార్యాలయానికే అరుదుగా వస్తారు. ఏవైనా దస్త్రాలుంటే ఇక్కడి అధికారులే ఆయన కోసం ఏపీఎంఐపీకి వెళ్లాలి. డ్వాక్రా రుణాలు, వారికి బీమా, ఇంకా అనేక పథకాలు అమలు చేయాల్సిన ఈ శాఖకు శాశ్వత పీడీని నియమించే దిశగా ఎవరూ దృష్టిపెట్టడం లేదు.


వివిధ శాఖలదీ అదే బాట...

★ జిల్లా పరిషత్తు సీఈవోగా పని చేసిన రామచంద్ర గత నెల చివరలో బదిలీపై తితిదేకు వెళ్లిపోయారు. అప్పటి నుంచి డిప్యూటీ సీఈవో సూర్యనారాయణ ఇన్‌ఛార్జి బాధ్యతలు చూస్తున్నారు.

నిస్తేజ.. 'రహదారి'

జిల్లాలో రూ.కోట్ల పనులు జరుగుతున్న మరో కీలక శాఖ రహదారులు భవనాలశాఖ. దీని పర్యవేక్షక ఇంజినీర్ (ఎస్‌ఈ)గా గత నెల చివర్లో వైఆర్ సుబ్రహ్మణ్యం పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో ఇదే శాఖలోని జాతీయ రహదారుల విభాగంలో ఈఈగా పనిచేస్తున్న శ్రీనాథ్, ఎస్‌ఈగా ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఈఈగా ఉన్న జాతీయ రహదారుల విభాగంలో కూడా రూ.వందల కోట్ల పనులు జరుగుతున్నాయి. అనంతపురం-అమరావతి రహదారికి సంబంధించిన ప్రతిపాదనలు తదితరాల్లో ఆయన భాగస్వాములు కావాల్సి ఉంటుంది. అటువంటి ఇంజినీర్‌కు, అదే స్థాయిలో ఎక్కువ బాధ్యతలు ఉండే రభశ ఎస్‌ఈగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

చిన్నబోయిన 'అక్షరం'



అనంతపురం నగరంలోని ఆర్‌ఎంహెచ్ పాఠశాలలో పనిచేయని బయోమెట్రిక్ యంత్రాలు

జిల్లాలోని 5 వేల పాఠశాలలు, ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు సంబంధించి పర్యవేక్షించాల్సిన బాధ్యత జిల్లా విద్యాశాఖాధికారిది. ఇటువంటి పోస్టు ఖాళీగా ఉంది. ఇక్కడ డీఈవోగా కొద్ది రోజులు పనిచేసిన శామ్యూల్ చిత్తూరుకు బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి నుంచి గుత్తి ఉప విద్యాశాఖాధికారి అయిన లక్ష్మీనారాయణ ఇన్‌ఛార్జి డీఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు కొంత వరకు సాఫీగానే నిర్వహించినా.. విద్యాశాఖ పరంగా పూర్తిస్థాయిలో పర్యవేక్షణ కొరవడింది. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరయ్యేలా చూసేందుకు బయోమెట్రిక్ విధానం అమలు చేయగా, అనేకచోట్ల ఇవి మరమ్మతులకు గురయ్యాయి. కనీసం వీటికి మరమ్మతులు చేయించలేకపోతున్నారు. ఇంకా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి.

★ జిల్లాలో నిత్యం దాదాపు 25 వేల లీటర్ల పాలు సేకరించే కీలక శాఖ అయిన ఏపీ డెయిరీకి ఉన్నతాధికారిలేరు. ఇందులో ఉప సంచాలకులు (డీడీ)గా బాధ్యతలు చూసిన వై.శ్రీనివాసులు దాదాపు రెండునెలల కిందట వెళ్లిపోవడంతో ఆయన స్థానంలో ఏడీ ఎం.శ్రీనివాసులు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూస్తున్నారు. జీతాలు ఇవ్వడానికి కూడా ఆపసోపాలు పడుతూ నష్టాల్లో ఉన్న ఏపీ డెయిరీని గాడిలో పెట్టాలంటే శాశ్వత అధికారి రావాల్సి ఉంది.

★ మైనార్టీ కార్పొరేషన్ ఈడీ పోస్టు కూడా దాదాపు రెండునెలలకుపైగా ఖాళీగా ఉంది. ఈడీగా ఇన్‌ఛార్జి అధికారితో నెట్టుకొస్తున్నారు.



అధికారులతో చర్చిస్తున్న జేసీ

ఆశా కార్యకర్తలపై
నిర్లక్ష్యమెందుకు?


అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: 'మీ వద్ద నిధులు పుష్కలంగా ఉన్నాయి. అయినా ఆశా కార్యకర్తలకు పారితోషకం ఎందుకు ఇవ్వలేదు. రెండు మాసాలుగా చెల్లించకపోతే ఎలా. ప్రస్తుతం ఎంఆర్ టీకా కార్యక్రమం నడుస్తోంది. వారే ఎక్కువ భాగస్వామ్యం అవుతున్నారు. పారితోషకం రోడ్డెక్కితే మీదే పూర్తి బాధ్యత'...అంటూ జేసీ రమామణి కటువుగా హెచ్చరించారు. బుధవారం ఆమె బ్యానర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడానికి డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా డీఐఓ కార్యాలయంలో ఆరోగ్య అధికారులతో సమావేశమయ్యారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, అదనపు డీఎంహెచ్‌ఓ(ఏఎల్) డాక్టర్ అనిల్‌కుమార్, డీఐఓ డాక్టర్ పురుషోత్తం, పీఓ డీటీటీ డాక్టర్ సుజాత, తదితరులు పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు జూన్, జులై మాసాలకు సంబంధించి పారితోషకాన్ని ఎందుకు బ్యాంకు ఖాతాల్లో జమ చేయలేదని ఆరాతీశారు. విడుదల చేశామంటూ అక్కడే ఉన్న పీఓ డీటీటీ చెప్పారు. తమ విభాగానికి దస్త్రం రాలేదంటూ డీపీఓ కిషోర్ జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఈలోపు డీపీహెచ్‌ఎన్‌ఓ రాణిని పిలిపించారు. దస్త్రం ఏమైందంటూ జేసీ ప్రశ్నించారు. దీంకి ఆమె నీళ్లు నమిలారు. రెండుమూడు రోజుల్లో ఖాతాల్లో డబ్బు పడాలి. లేదంటే జరిగే దానికి మీదే బాధ్యత అంటూ హెచ్చరించారు. జేసీ వెళ్లిన తర్వాత డీఎంహెచ్‌ఓ సంబంధిత సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం క్రితమే సంతకాలు పెట్టించుకున్నారు. ఎందుకు విడుదల చేయలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. సమన్వయం లేదంటూ మండిపడ్డారు.



రాధాకృష్ణులకు పుష్పాభిషేకం



గౌరంగదాస్ ప్రవచనం



గీతామృతం గానం చేస్తున్నతనికెళ్ల భరణి

చూసిన కనులదే భాగ్యం

✦ రాధాకృష్ణులకు పుష్పాభిషేకం
✦ ఇస్కాన్‌లో ముగిసిన వేడుకలు

అనంత గ్రామీణం (సోమలదొడ్డి), న్యూస్‌టుడే: గత మూడురోజుల పాటు ఇస్కాన్ మందిరంలో వైభవంగా జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. చివరిరోజున పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాధాకృష్ణుల విగ్రహాల అలంకరణ కమనీయంగా చేశారు. భక్తులు హరేకృష్ణ, హరేరామ నామజపంతో భజనలు, కృష్ణగీతాలు ఆలపించారు. కృష్ణ లీలలపై గీతాలాపన చేశారు. ఉదయం ప్రభుపాద లీలామృత శ్రవణం చేశారు. ఇస్కాన్ ఆవిర్భావానికి ఆద్యుడైన ప్రభుపాదుల జీవిత విశేషాలను తెలియజేశారు. ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ జీఎం దామోదర గౌరంగదాస్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంతో జీవిస్తే సర్వసుఖాలు, సకల ఐశ్వరాలు ఉన్నట్లేనని ఉపదేశించారు. ప్రతి మానవుడు భగవద్గీత శ్లోకాలను పఠిస్తే ఆలోచన విధానాల్లో మార్పు వస్తుందన్నారు. ప్రజల్లో ప్రజ్వరిల్లుతున్న రాగద్వేషాలు, అసూయ, కోపాన్ని దూరం చేసుకుంటేనే మనసుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. మూడురోజుల పాటు జరిగిన జన్మాష్టమి వేడుకలు విజయవంతం చేయడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీకృష్ణుడి జీవితం స్ఫూర్తి దాయకం

అనంత గ్రామీణం (సోమలదొడ్డి), న్యూస్‌టుడే: సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి బుధవారం ఇస్కాన్ మందిరాన్ని సందర్శించారు. కృష్ణాష్టమి చివరి రోజు వేడుకలను వీక్షించి రాధాకృష్ణులను దర్శించుకున్నారు. ఆలయ జీఎం దామోదర గౌరంగదాస్ ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం కాసేపు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆధ్యాత్మికత పెంచడానికి ఇస్కాన్ చేస్తున్న కృషి అమోఘమన్నారు. ప్రజల్లో చెడు అలవాట్లను దూరం చేయడానికి అనేక చైతన్య యాత్రలు చేస్తున్నారని అభినందించారు. ప్రేమ స్వరూపుడైన శ్రీకృష్ణుడి జీవితాన్ని ప్రతి మనిషి స్ఫూర్తిగా తీసుకుంటే సమాజంలో ఉన్న రుగ్మతలు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఇస్కాన్ వ్యవస్థాపకులు ప్రభుపాద గొప్ప మానవతావాదని అభివర్ణించారు. ప్రభుపాదుల వారు ఇస్కాన్ మార్గదర్శకాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహామనిషి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను రాగిరేకుపై రాయడం చాలా అద్భుతమన్నారు. ఆ రాగిరేకులను తనికెళ్ల ఆవిష్కరించారు. ఓ పెళ్లి కార్యక్రమానికి హాజరైన ఆయన ఇస్కాన్ మందిరాన్ని సందర్శించారు. భక్తులకు పలు హితోపదేశాలు చేశారు..

ప్రత్యామ్నాయ పంటల సాగులో సమస్యలా!

రేపు 'ఈనాడు-మీతోడు' ఫోన్‌ఇన్ కార్యక్రమం



జేడీఏ శ్రీరామ్మూర్తి

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: తీవ్ర వర్షాభావంతో వేరుసెనగ పంట సాగుకు నోచుకోలేదు. సుమారు 5.45 లక్షల హెక్టార్ల సాగు భూమి బీడుగా మారింది. ప్రస్తుతం ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనుకూలం. తక్కువ కాలంలో చేతికి కొచ్చే పంటల సాగుకు వ్యవసాయశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. అందుకు సరిపడు విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఈ సమయంలో ఏయే విత్తనాలను రైతులకు సరఫరా చేస్తున్నారు. ఏయే నేలల్లో పంటలు వేసుకోవచ్చు. విత్తనం, ఎరువుల మోతాదు, విత్తనశుద్ధి తదితర అంశాలపై రైతుల సందేహాలను తీర్చేందుకు 'ఈనాడు-మీతోడు' ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జేడీఏ శ్రీరామ్మూర్తి, రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ పి.లక్ష్మీరెడ్డి, కేవీకే సేద్య విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.భార్గవిలతో మాట్లాడే అవకాశం కల్పించారు. స్పష్టంగా ప్రశ్నలు అడిగితే, సూటిగా సమాధానాలు చెబుతారు. ఇంకెందుకు ఆలస్యం.. ఒక్క ఫోన్ చేయండి.

✦ ఫోన్ చేయాల్సి రోజు : 18-08-2017 (శుక్రవారం)
✦ ఫోన్ చేయాల్సిన సమయం : ఉదయం 9-10 గంటల మధ్య
✦ ఫోన్ చేయాల్సిన నంబరు : 08554-220697

టీటీ ఛాంపియన్‌షిప్ పోటీలకు సన్నద్ధం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్మారక టీటీ ఛాంపియన్‌షిప్ పోటీల గోడ పత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి స్వగృహంలో ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. నాలుగేళ్ల తర్వాత రాష్ట్రస్థాయి టీటీ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా ఆతిథ్యం ఇస్తోంది. వచ్చే నెల 21 నుంచి 24 వరకు ఇండోర్ స్టేడియంలో నిర్వహించే పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికి పైగా క్రీడాకారులు హాజరు కానున్నట్లు టీటీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అక్బర్ సాహెబ్, కార్యదర్శి కేశవరెడ్డి వివరించారు. పోటీల నిర్వహణకు ఆర్డీటీ, సప్తగిరి కర్పూర పరిశ్రమ, అనంతపురం క్లబ్, బీఎస్ఎన్ఎల్, ఎస్‌బీఐ తదితర సేవా సంస్థలు ప్రాయోజితులుగా సహకరిస్తున్నారని వివరించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి కమిటీలు నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మురళీధర్‌రావు, జిల్లా సంఘం కోశాధికారి పాండురంగయ్య, ఆతిథ్య కమిటీ సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణలు పాల్గొన్నారు.



గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

నేడు సదస్సు

కోవూరునగర్(అనంతపురం): జిల్లాలో నెలకొన్న కరవుపై చర్చించేందుకు గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సదస్సును నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ తెలిపారు. కరవు పరిస్థితులపై చర్చించి, వాటిని అధిగమించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై జరిగే సదస్సులో ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

అనంతపురం విద్య: ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పొడిగించామని ఆర్ఐఓ సురేష్‌బాబు తెలిపారు. ఆయా కళాశాలల్లో నాలుగో విడత ప్రవేశాలు నిర్వహించుకోవచ్చని ఆయన సూచించారు.

విశిష్ట సేవా అవార్డుకు ఎంపిక



వెంకటనారాయణ, జీఎం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ సంస్థ జిల్లా జనరల్ మేనేజర్ వెంకటనారాయణ విశిష్ట సేవా సంచార్ పథక్ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. 2016లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని డీజీఎం స్థాయి అధికారుల్లో వెంకటనారాయణ ఒక్కరే అవార్డుకు ఎంపిక కావడం విశేషం. సంస్థ ఏటా వివిధ స్థాయి అధికారులకు వారి పనితీరు ఆధారంగా రాష్ట్ర స్థాయి అవార్డు ఇస్తోంది. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు అందాయి. విజయవాడలో త్వరలో జరగనున్న సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవార్డు అందజేయనున్నారు.

ఒక విద్యార్థి.. ఒక ఉపాధ్యాయిని



విద్యార్థికి బోధిస్తున్న ఉపాధ్యాయిని

యాడికి మండలం కొట్టాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒక్క విద్యార్థికి బోధించేందుకు ప్రభుత్వం ఏడాదికి రూ.నాలుగు లక్షలు వేతన రూపంలో ఖర్చుచేస్తున్నారు. కొట్టాలపల్లి పాఠశాలలో నాలుగు తరగతి గదులున్నాయి. ప్రహరీతో కూడిన విశాలమైన ప్రాంగణం ఉంది. పాఠశాల కూడా గ్రామం నడిబొడ్డున ఉంది. అక్కడ లేనిదల్లా విద్యార్థులే. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఉన్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు పాఠశాలను విడిచి వెళ్లారు. ప్రస్తుతం ఒకే ఒక్క విద్యార్థి మిగిలాడు. ఈ గ్రామంలోని 90 మంది విద్యార్థులు రోజు మూడు కి.మీ. దూరంలో ఉన్న యాడికిలోని ప్రైవేటు పాఠశాలలకు ఆటోల్లో వెళ్లివస్తుంటారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాల నిర్వహణకు తగినంత మంది విద్యార్థులున్నా.. అధికారుల్లో చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టమవుతోంది. మండలంలో ఇప్పటికే మూతపడిన ఏడు పాఠశాలలకు తోడు ఈ ఏడాది వీరారెడ్డిపల్లి, కొట్టాలపల్లి పాఠశాలలు కూడా మూతబడనున్నాయి. విద్యార్థుల ప్రవేశాలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించటంలో అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

- న్యూస్‌టుడే,కొట్టాలపల్లి (యాడికి)